Whatsapp No: 9440662699

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

RNI No. APTEL 2015/ 66622




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 2 సంచిక 40, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం,జూన్26- ఆదివారం 2, జూలై 2017

## ఏపీకి కేంద్రం మొండిచెయ్యి



**రా.వా.ప్రతినిధి,అమరావతి :** విభజన నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి తామే నిర్మిస్తామని పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టుకు అయిన ఖర్చు రూ. రూ.3,316 కోట్లు రీయింబర్స్ చేయాలని కేంద్రానికి లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) ద్వారా మాత్రమే ప్రతిపాదనలు పంపాలని లేఖను తోసిపుచ్చిన కేంద్ర జలవనరుల శాఖ 23 అంశాలపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్ర సర్కార్ ప్రతిపాదనలను వెనక్కు పంపడం ప్రభుత్వానికి మింగుడు పడటం లేదు. పీపీఏ వ్యక్తం చేసిన అభ్యంతరాలకు వివరణ ఇచ్చేందుకు జలవనరుల శాఖ అధికారులు కుస్తీలు పడుతున్నారు.2010-11 అంచనా వ్యయం(రూ.16010.45) ప్రకారం జలవిద్యుత్ ప్రాజెక్టు, తాగునీటి ప్రాజెక్టు వ్యయం పోనూ మిగతా సొమ్మును మాత్రమే ఇస్తామని కేంద్రం మెలిక పెట్టింది. ఏప్రిల్ 1, 2014కు ముందు పోలవరం ప్రాజెక్టుకు చేసిన వ్యయం రూ.5,759.99 కోట్లు, విద్యుదుత్పత్తి ప్రాజెక్టు వ్యయం రూ.2,868 కోట్లు పోనూ మిగతా అంటే రూ.7.382.46 కోట్లను మాత్రమే ఇస్తామని తేల్చి చెప్పింది. 2014%--15, 2015--16, 2016--%17లో రూ.3,349.70 కోట్లను కేంద్రం విడుదల చేసింది. పోలవరం ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12,425.69 కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రూ.3,316 కోట్లను విడుదల చేయాలని కోరుతూ గత నెల 28న కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది.

### తోసిపుచ్చిన కేంద్ర జలవనరుల శాఖ

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పర్యవేక్షణకు పీపీఏను ఏర్పాటు చేశామని గుర్తు చేస్తూ, వారి ద్వారా పంపిన ప్రతిపాదనలను మాత్రమే పరిశీలిస్తామని తేల్చి చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖను కేంద్ర జలవనరుల శాఖ తోసిపుచ్చింది. ఇప్పటి వరకు విడుదల చేసిన రూ.3,349.70 కోట్ల వినియోగానికి సంబంధించిన పత్రాలు(యూసీ) పంపకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది.

మిగతా 2 లో

## రెల్లీల అభ్యున్నతే మాధ్యేయం : ఆదాం




**రా.వాప్రత్యేకప్రతినిధి, విశాఖ :** దళితుల్లో అట్టడుగున ఉన్న కులం రెల్లిలని, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెల్లీ అభివృద్ధి చారిటబుల్ సంస్థ ఛైర్మన్ డాక్టర్. ఆదాం అన్నారు. వీరిలో నిరక్షరాస్యుల సంఖ్య అధికంగా ఉందని దీనిని అధిగమించేందుకు , పిల్లల్లో విద్యపై ఆసక్తిని పెంచే ఒక కార్యక్రమాన్ని రూపొందించి 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులతో సహా 94 మందికి బహుమతులు,సన్మానాలు, ప్రతిభా పురస్కారాలు అందచేస్తూ, రూ.3 లక్షల స్కాలర్ షిప్‌లు ఇచ్చామన్నారు. రాజధాని ప్రాంతం రాయపూడికి చెందిన మాజీ సమితి ప్రెసిడెంట్ మల్లెల శ్రీనాథ్ చౌదరి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షెడ్యూలు కులాలంటే మాల,మాదిగలే కాకుండా అంతకంటే అట్టడుగున ఉన్న రెల్లీ కమ్యూనిటీని అభివృద్ధి పరచినపుడే సమసమాజం ఏర్పడి, సామాజిక న్యాయం జరుగుతుందని శ్రీనాథ్ చౌదరి తెలిపారు. రెల్లీలు పళ్లు కాయలు అమ్ముకుంటూ, పారిశుద్ధ్య పనులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటారన్నారు. ప్రస్తుతం చిన్న చిన్న కొట్ల స్థానంలో సూపర్ మార్కెట్లు పెట్టడంతో రెల్లి కులస్తులకు పనులు లేకపోవటం, చిరువ్యాపారం కూడా నిర్వహించలేకపోతున్నారన్నారు. శ్రీకాకుళం,విజయనగరం, విశాఖ, కృష్ణా,గుంటూరు జిల్లాలలో ఎక్కువ మంది రెల్లి కులస్తులు ఉన్నారని, ఉత్తరాది జిల్లాలలో దాదాపు 6లక్షలమంది, కోస్తాజిల్లాలో 4లక్షలు ఉన్నారన్నారని ఆదాం తెలిపారు. ఎస్సీ వర్గీకరణ తర్వాత కొంతమంది డాక్టర్లు, ఇంజనీర్లయ్యారని,వర్గీకరణ తీసివేసిన తరువాత పరిస్థితి యధాస్థితికి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఒక కమిషన్ వేసి వర్గీకరణ చేయాలని ,అత్యంత వెనుకబడిన కులంగా రెల్లీ వర్గానికి గుర్తించి, ప్రత్యేక రాయితీలతో వారి అభ్యున్నతికి తోడ్పడాలని ఆదాం కోరారు.

## ఎస్ఆర్‌కే గ్రాండ్ హోటల్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

**రా.వా(మందడం) :** రాజధానిప్రాంతం మందడంలోని హాసినీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రేమ్ షైదా,రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఆర్‌కే గ్రాండ్ హోటల్‌లో ఇఫ్తార్ విందు జరిగింది. గుంటూరు, విజయవాడకు చెందిన రాజకీయ, వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెడ్‌పీటీసీ సభ్యుడు బెజవాడ నరేంద్ర, హాసినీ అస్పత్రి వైద్యులు రహీం బాషా, సిబ్బంది, మందడం గ్రామ సర్పంచి దంపతులు ముప్పవరపు నర్సింహారావు, పద్మావతి వ్యాపారవేత్త సర్దార్ బాషా, వైసీపీ, టీడీపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, మతపెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దువా జరిపిన మతపెద్దలు సమస్త మానవాళి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



## తెల్లకార్డు చాలు..

రా.వాప్రతినిధి,విజయవాడ : ఏపీలో ఇకపై తెల్ల కార్డే ఆదాయ ధృవీకరణ పత్రంగా మారనుంది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బ్యాంకు రుణాలు, ప్రైవేటు సంస్థల్లో ప్రవేశాలు అన్నిటికీ తెల్ల రేషన్ కార్డు ఉంటే సరిపోతుంది. ఆదాయ ధృవీకరణ పత్రం ఎక్కడ అవసరమవుతుందో అక్కడ తమ తెల్ల కార్డు చూపిస్తే చాలు. బీపీఎల్ కుటుంబాలన్నింటికీ ఇది వర్తిస్తుంది.

జీఎస్టీ ఐటమ్ 4,5లో






# రాజధాని వార్తలు

కలం

## యోగాతో ఆత్మరక్షణ విద్యలు వెనక్కి

దేశమంతా మారుమ్రోగిన ఒకేఒక్క మాట యోగ.. జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా అనేక కోట్లు ఖర్చుపెట్టి ఈ కార్యక్రమాన్ని జరిపారు. 2015లో ప్రారంభమైన ఈ అంతర్జాతీయ యోగాను మూడేళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మనస్సు శరీరం మేధస్సు అనుసంధానంతో ఉత్తమ లక్షణాలు అలవడతాయని, మనస్సు స్వాధీనంలో ఉంటుందని ఊదరకొడుతున్నారు. అనవసర ఆలోచనలు, ఉండవని మనస్సు నిశ్చలంగా ఉండి, సచ్ఛీలత, నియమనిబంధనలతో కూడిన జీవనం అలవడుతుందని బాకా ఊదుతున్నారు. దీనికోసం ఈనెల 21న సెలబ్రిటీలందరితో తమ శరీర అందానికి కారణం యోగానే అని పదే పదే చెప్పించారు. ఉద్రేకం,ఉద్వేగం,అహింస, సత్యం యోగాతోనే సాధ్యమని, ఈ ప్రాచీన సాంప్రదాయాన్ని ప్రపంచానికి అందించామని గొప్పలు చెప్పారు. ఇంకా చెప్పాలంటే ఒకప్పుడు యోగులు, మహర్షులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఈ ప్రక్రియను సామాన్యుల దగ్గరికి తెచ్చామని, దీనికి ఖర్చు ఉండదని సాక్షాత్తు ప్రధానే చెప్పారు. నిజమే ఒకప్పుడు భవ,బంధాలకు దూరంగా ఉండే యోగులు, మహర్షులు ఈ ఆసనాలు, ధ్యానాలు చేసేవారు. వారికి ఇహపరమైన కోర్కెలు ఉండేవికాదు.. అడవుల్లో ఉంటే ఆకులు అలములు తిని బ్రతికేవారు, లేదంటే బిక్ష అడిగి పెట్టింది తినేవారు వారికి దాచుకునే అలవాటు కూడా ఉండేది కాదు.. వారు మాటలను కూడా పొదుపుగా వాడుకునేవారు.. దండం స్వామీ అంటే సుఖీభవ..సమస్త సన్మంగళం భవంతు.. దీర్ఘాయుష్మాన్ భవ లాంటి పదాలతో ఆశీర్వదించేవారు. వారికి కామక్రోధ మధమాశ్చర్యాలు ఉండేవికాదు. దాంతో వారు చేసే యోగాకు గుర్తింపు గౌరవం ఉండేది.

ప్రస్తుతం బాబాలంతా బిజినెస్ టైకూన్లు.యోగాపేరుతో ఇబ్బడిముబ్బడిగా సంపాదిస్తున్నారు. డబ్బుపట్ల విపరీతమైన వ్యామోహం ..అలాగే గుర్తింపు,గౌరవాలు, కీర్తి కండూతి పుష్కలంగా ఉంది. ఇక్కడితో ఆగిపోతే పర్వాలేదు.. అంతులేని మతతత్వం, ప్రజల ఆహారపు అలవాట్లపై పెత్తనాలు, కాదన్నారంటే కాల్చేస్తాం... ఉరితీస్తాం..అంటూ హూంకారాలు. ఒకపక్కన వారి చెప్పినవారినే కొలవాలి. వాళ్లు చూడమన్నవైపే చూడాలి. వారికి ఎదురు ప్రశ్నవేస్తే అంతులేని పాపాత్ములు, దోశద్రోహులు అయిపోతున్నారు. నిజంగా యోగాకు సచ్ఛీలత ప్రసాదించే గుణం ఉంటే ఇంతమంది సాధువులు, సాధ్వీమణులు అంత కౄరంగా ఎలా మాట్లాడ గలుగుతున్నారు.. పైకి ఒకటి చేసేది మరొకటిగా ఎందుకుంటుంది ? శరీరం మనస్సు అనుసంధానమై ప్రశాంతమైన జీవితం గడపాలికాని ప్రజల్ని ఎందుకు అశాంతికి గురిచేస్తున్నారు.. ఎందుకు అసహనంతో రగిలిపోతున్నారు ..ఒకసారి ఆలోచించండి.. భారతదేశంలో ఒక్క యోగానే పుట్టలేదు.. కర్రసాము, కత్తిసాము, విలువిద్య, గధాయుద్ధాలు విలసిల్లాయి.

బుద్ధుడి కాలంలో కుంగ్ఫూ, కరాటేలు పుట్టాయి. ఇంకా చెప్పాలంటే తాలింఖానాలు కూడా.. ప్రతి పల్లెటూరులో తాలింఖానాలు ఉండేవి. అక్కడ సాధన చేసినవారికి హనుమంతుడి దేహధారుద్యం, శక్తి, బలం వస్తుందని ప్రజలు నమ్మేవారు.. కర్రసాము, కత్తిసాము నిన్నామొన్నటివరకు గ్రామాల్లోని ప్రతి వీధిలోనూ ఉండేవారు. దాన్ని ఒక తరం నుంచి మరో తరానికి నేర్పుతూ, నేర్చుకుంటూ గ్రామాలు క్రీడలపట్ల అసక్తిని, అనురక్తిని కలిగి ఉండేవి. రామబాణం పేరుతో గురిచూసి కొట్టేవారు. ఆపై ఆయుధం లేకుండా శత్రువులను ఏమార్చడం,లేదా కౄరజంతువుల నుంచి తమను తాము రక్షించు కోవడం కోసం కరాటే కుంగ్ఫూలు అభివృద్ధి చెందాయి. వీటిని అలవరచుకోవడానికి కూడా దేహదారుఢ్యం, ఏకాగ్రత మనస్సు,శరీరాల అనుసంధానం తప్పనిసరి.. యోగా ఒక్క ఆరోగ్యాన్ని మాత్రమే ఇస్తుంది.. ఇవి శత్రువుల నుంచి కూడా రక్షణ నిస్తాయి. అబలలను, పిల్లల్ని, వృద్ధులను రృక్షించడానికి కూడా ఉపయోగించవచ్చు. అయితే ప్రభుత్వం ప్రాచీనకాలం నుంచి వస్తున్న ఇన్ని స్వీయ రక్షణ వ్యాయామాలను కాదని ఒక్క యోగాకు మాత్రమే ఎందుకంత ప్రచారం కల్పిస్తున్నాయో తెలియడం లేదు. ఏకత్వ సాధనకు యోగాను ఉపయోగపడుతుందని ఏలినవారు చెబుతున్నారు కాని , దేశంలో మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలు మరీ ముఖ్యంగా దళితులు, ఆదీవాసీలపై దాడులు జరుగుతున్నాయి. దీనంతటికీ కారణం ప్రాచీన సాంప్రదాయాన్ని అనుసరిస్తున్నామన్న అహంకారులది కాదా? సాటి మనుష్యులను, మనతోపాటే ఈ భూగోళంపై ఉన్న సమస్త జీవరాశుల్ని ఒక ప్రాణులుగా యోగాసాధకులు ఎందుకు గుర్తించలేకపోతున్నారు. ఒకేఒక జంతువుకు అంతులేని ప్రాధాన్యతను, భక్తిభావాన్ని ఎందుకు ఆపాదిస్తున్నాయి ? మనం మాట్లాడే ప్రతిమాటా మన చేతల్లో కనిపించాలనే కదా ప్రతివారు కోరుకుంటారు.. ఒకటి చెప్పి మరొకటి చేయడంతో యోగాకు గుర్తింపు గౌరవం రాదు.. అతిపెద్ద యోగా ప్రదర్శనలు ఇచ్చి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కవచ్చేమోకాని మానవ హృదయాలను మాత్రం అధిరోహించలేరు. అది జరగనంతవరకు ఎన్ని కార్యక్రమాలు ఎంత ఆర్భాటంగా చేసినా నిష్ప్రయోజనమే..

బాబారామ్‌దేవ్ యోగాతో కేన్సర్ నివారించవచ్చని సెలవిచ్చారు. మరొక ఆయన ఇనుము మింగినా, మేకులు తిన్నా యోగా చేసేవారికి ఏమీ కాదని ఆయన మింగి చూపారు కూడా..అయితే డాక్టర్లు ఆపరేషన్ చేసి పొట్టలో కుప్పలుగా పేరుకుపోయిన ఇనుప వస్తువులను తీసివేశారు. నిజానికి ప్రభుత్వం ప్రజలను ఆలోచించుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా బాలకృష్ణ సినిమాలో డైలాగ్‌లా చూడూ ఒకవైపే చూడూ అంటూ యోగాని ప్రజల మెదళ్లలోకి ఎక్కిస్తున్నారు. ప్రజలకు అన్ని కళలూ, విద్యలు అందుబాటులో ఉండాలి. వారికి నచ్చిన దాన్ని ఎంచుకుని సాధన చేయగలిగిన స్వేచ్ఛను ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాలి.

పౌరులు-చట్టాలు


# ప్రాథమిక హక్కులు

## స్వేచ్ఛా హక్కులు



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram@gmail.com


17 **స్వేచ్ఛా హక్కులు** : మనకు స్వాతంత్ర్యంతో బాటే స్వేచ్ఛ కూడా వచ్చింది. పరాయి పాలనలో స్వేచ్ఛను ప్రజలు పూర్తిగా మరచి పోయారు. విదేశీయులు వెళ్లిపోగానే దేశం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల ఊపిరులు పీల్చుకుంది. రాజ్యాంగం అధికరణ 19 నుండీ 22 వరకు స్వేచ్ఛకి సంబంధించినవే. అవేమిటో చూద్దాం.మొదట ఇవి ఏడు ఉండేవి. ఒకటి తొలగించి ఆరు చేశారు.



అధికరణం19(1) క్రిందకు ఇవి వస్తాయి.

(ఎ) వాక్కు వ్యక్తీకరణ స్వేచ్ఛ(freedom of speach and expression)

(బి) ఆయుధాల్లేకుండా శాంతియుతంగా సమావేశం కావడం.( assemble peace ably and without arms)

(సి) సంస్థలు,సంఘాల ఏర్పాటు

(డి) భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో స్వేచ్ఛగా (సరిహద్దులలోపల) సంచరించడం

(ఈ)భారతదేశంలో ఎక్కడైనా నివసించుటం, స్థిరనివాసం ఏర్పరచుకొనుట తొలగించబడింది.

జి) ఏవృత్తి, ఉద్యోగం, వ్యాపారం, అయినా చేసుకోవడం.

పైన గల (ఎఫ్) ఆస్థిహక్కుకు, స్వేచ్ఛకు సంబంధించింది. దీనిని 1978 సంవత్సరము 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించటం జరిగింది.

అయితే ఇవి పరిపూర్ణమైన, తిరుగులేని హక్కులుకావు.

19 వ అధికరణంలోని (2) నుండీ (6) వరకు గల నిబంధనలకులోబడి వీటి అము ఉంటుంది.

ఈ నిబంధనల ఉద్దేశం 19(1) అధికంణంలో చెప్పబడిన విధంగా ప్రభుత్వం సామాజిక సంక్షేమానికి తగిన చట్టాలు చెయ్యడం. ఇవి కారణ సహిత నిబంధనలే. ఈ హేతుబద్ధ నిబంధనల నిర్ణయాన్ని కోర్టులు చేస్తాయి. లేదా చట్టసభలు చేయవచ్చు. సుప్రీంకోర్టు ఈ నిబంధనల మీద వ్యాఖ్యానిస్తూ "నిబంధనలుకాలం, పరిస్థితి, ప్రదేశాన్ని బట్టి మారతాయి. కేసు కేసుకి ఇవి మారవచ్చు..." అంది.

ఈ నింబధనల సమతుల్యానికి, వ్యక్తి – సమాజ నిబద్ధతలను పరిగణించడం జరిగింది. అయితే, నిబంధనలను చేయదలచిన ఏ చట్టమైన క్రింది రెండు పరీక్షలో గెలవాలి.

(1) నిబంధన ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని ఉద్దేశించి ఉండాలి. అది అధికరణానికి లోబడి ఉండాలి.

(2) నిబంధన ప్రతి బంధకం(restriction) హేతు బద్ధంగా ఉండాలి.

హేతు బద్ధత ఏక పక్షంగా అతిగా, అవసరానికి మించి ఉండకూడదు. న్యాయపరిశీలన పరిధిలో ఉండాలి. పౌరులకు ఉపయుక్తమై ఉండాలి. విధానపరమైన, సమగ్రత కలిగినదై ఉండాలి.

వివిధ నిబంధనలు(restrictions) అధికరణ –19(2) నుండీ (6) వరకు గల వాటిని తెలుసుకొందాం.

(1) వాక్కు, వ్యక్తీకరణల నియంత్రణ నిబంధన : 19(1)(ఎ) అధికరణం పౌరులందరికీ వాక్కు, వ్యక్తీకరణల స్వేచ్ఛ ప్రసాదించింది.దీనర్థం ఒక వ్యక్తి వాక్కు, వ్రాత అచ్చు, చిత్రాలు లేక మరే పద్ధతిలో అయినా పద్ధతిలో అయినా తన అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించవచ్చు. ఇందుకు అమెరికా రాజ్యాంగంలో వలే గాక, ముందస్తు అనమతి లేకుండా ఈ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చు. ఇందులోనే పత్రికాస్వేచ్ఛ కూడా కలిసి ఉంది. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది.

(1) 19(2) అధికరణం క్రింద ప్రభుత్వం హేతు బద్ధమైన నిబంధనలను వాక్కు, వ్యక్తీకరణల మీద విధించవచ్చు. హేతువులు ఎలా ఉండాలి?

(ఎ) దేశ సార్వభౌమత్వం, సమగ్రతల కోసం

(బి) దేశభద్రత నిమిత్తం

(సి) విదేశాలతో స్నేహసంబంధాల రక్షణ కోసం

(డి) నైతిక విలువలు, హుందాతనం రక్షణ కోసం

2) పైవి గాక

(ఎ) కోర్టు ధిక్కారానికి(బి) పరువునష్టానికి(సి) నేరప్రోత్సాహానికి సంబంధించిన అంశాలలో నిబంధనలు వర్తిస్తాయి.

(సశేషం)


# ఏపీకి కేంద్రం మొండిచెయ్యి

(మొదటి పేజీ తరువాత)

దాంతో రూ.3,316 కోట్లను రీయింబర్స్ చేయాలని కోరూతూ ఈ నెల 7న పీపీఏకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. వీటిని పరిశీలించిన పీపీఏ పోలవరం కుడి కాలువ అంచనా వ్యయాన్ని రూ.2,240.68 కోట్ల నుంచి రూ.4,385.30 కోట్లకు.. ఎడమ కాలువ అంచనా వ్యయాన్ని రూ.1,954.74 కోట్ల నుంచి రూ.3,645.15 కోట్లకు పెంచుతూ డిసెంబర్ 6, 2016న ఉత్తర్వులు జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించేందుకు కుడి కాలువను తాత్కాలికంగా పూర్తి చేసేందుకు చేసిన వ్యయమెంతో చెప్పాలని కోరింది. హెడ్ వర్క్స్ (ప్రధాన పనులు)లో చేసిన పనులకు చెల్లించిన బిల్లులకు పొంతనే లేదని ఎత్తిచూపింది. భూసేకరణకు, నిర్వాసితుల పునరావాసానికి చేసిన ఖర్చెంతో చెప్పాలని కోరింది. మొత్తం 23 అంశాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన పీపీఏ.. వాటిపై వివరణ ఇస్తేనే ప్రతిపాదనలను పరిశీలిస్తామని తేల్చిచెప్పింది.

### అక్రమాలను కప్పిపెట్టేందుకు అధికారుల పాట్లు

పోలవరం ప్రాజెక్టులో ముఖ్యనేత సాగించిన అక్రమాల దందాను పరోక్షంగా ఎత్తిచూపుతూ పీపీఏ వ్యక్తం చేసిన అభ్యంతరాలకు వివరణ ఇవ్వడంలో జలవనరుల శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని తరలించాలన్న నెపంతో 2015లో పోలవరం కుడి కాలువను 20 మీటర్ల వెడల్పుతో తాత్కాలికంగా పూర్తి చేశారు. ఆ తర్వాత 40 మీటర్లకు విస్తరించారు. దాంతో తాత్కాలిక పనులకు చేసిన రూ.584 కోట్లు వృథా అయినట్లయింది. ఇందులో అధిక శాతం పనులు కోటరీ కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టినవే కావడం గమనార్హం. ఎడమ కాలువ పనుల్లోనూ ఇదే కథ. పోలవరం కుడి కాలువ భూసేకరణలో ఎకరాకూ రూ.52.90 లక్షలు.. పోలవరం ప్రాజెక్టు భూసేకరణలో రూ.7.50 లక్షలే ఇవ్వడాన్ని ఎత్తిచూపిన పీపీఏ వీటిపై వివరణ ఇవ్వాలని కోరింది. ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసానికి చేసిన వ్యయంపై ఆరా తీసింది.



Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
B.A.M.S
CHINTALURU AYURVEDA PHARMACY
9032990138/ 9393990138
email:
dr.d.vishwanath@gmail.com

# ఆత్మజ్ఞానాన్ని వికసింపచేసే ధ్యానం

పార్టు 4

ఈ ధ్యానం మనం క్రమం తప్పకుండా రోజూ ఆచరించినట్లయితే మన మనస్సు, శరీరం కూడా ఎంతో ప్రశాతంగా, ఆనందంగా వుంటాయి. ఇవి మన శరీరానికి అద్భుతమైన ప్రాణశక్తిని ఇస్తాయి. ఇలా చెయ్యగా చెయ్యగా మన శరీరం ఒక దివ్వ తేజస్సుతో ప్రకాశించటమే కాకుండా, ఆత్మజ్ఞానాన్ని వికసింప చేస్తుంది. ఉదయం 4 గంట నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకూ (ఈ సమయంలో దైవశక్తి ఎక్కువగా వుంటుంది). దైవశక్తి భూమిపై ప్రసరిస్తుంది. కాబ్బటి ఈ సమయంలో ధ్యానం చేసినట్లయితే మనం ఎన్నో అనారోగ్యాల నుంచి బయటపడగలుగుతాం!

ఈ ధ్యానం చేసే విధానం ! మనం ముందుగా శుభ్రంగా కాళ్ళూ, చేతులూ శుభ్రపరచుకుని భగవంతునికి (మన ఇష్టదైవానికి) నమస్కరించుకుని మన శరీరానికి ఏ మాత్రం ఇబ్బంది కలగని విధంగా సుఖాసనంలో కూర్చుని చక్కగా రెండు కళ్ళూ మూసుకుని ఓం కారాన్ని నెమ్మదిగా ఉచ్చరిసూ (మూడుసార్లు) ఉండి ఆ తరువాత నెమ్మదిగా లోపలికి తీసుకునే ఊపిరిని వదిలే ఊపిరిని గమనించండి. ఇలా చేయటం ముందు కొంచెం ఇబ్బంది కలిగినా కాలక్రమేణా మన ఆహార విహారాలు దైనందిన జీవితంలో ఎలా వుంటాయో అలాగే ఇదీ (ధ్యానం) ఒక దినచర్య అయిపోతుంది. ఈ ధ్యానంలో కూర్చున్న కొంతసేపటికి ఒక కాంతి కిరణం మనకు కనిపిస్తుంది. (అందరికి కాకపోవచ్చు). ఆ సమయంలో మనం కళ్ళు తెరవకుండా దాన్ని ఆసుసరిస్తూ (దాన్నే చూస్తూ) మనం ప్రయాణించినట్లయితే కొన్ని కోట్ల కాంతి కిరణాలు మన చుట్టూ ఎంతో తేజోవంతంగా ప్రకాశిస్తాయి. ప్రతినిత్యం దీన్ని క్రమబద్ధంగా చేస్తే మనలో అంతా ఆనందమే. సుఖానికి, దు:ఖానికి అన్నిటికీ అతీతంగా వుంటుంది. ఈ శరీరం. మనలో ఏదో తెలియని తన్మయత్వం. నాలో వున్న దైవాన్ని నేను చూడగలుగుతున్నాను. నా మనస్సనే చిదాకాశంలో నేను పరమాత్మనై ప్రయాణిస్తున్నాను అనే తన్మయిత్వంలోకి మనం వెళ్ళగలిగితే మనకు మళ్ళీ జన్మ వుండదు. మృత్యువూ వుండదు. అంతా పరమానందమే మనకు లభిస్తుంది. (ఈ ధ్యానం చేసే విధానంలో చాలా రకాల ప్రక్రియలు వుండవచ్చు.కానీ నేను చేస్తున్నది మాత్రం ఈ రకామైన ధ్యానమే. (నేను ఇంకా ఇందులో మొదటి మెట్టులోనే వున్నాను. కానీ ఆఖరి మెట్టు ఎక్కాలన్న తపన మాత్రం చాలా వుంది). (ఇందులో పొరపాట్లు వ్రాసివుంటే జ్ఞానులు క్షమించగలరు).

### యోగాసనములు

ఆసనాలకు అనుకూలంగా ఉన్న స్థలంలో చక్కగా ఒక దుప్పటిని పరచుకుని పద్మాసనం వేసుకుని కూర్చువాలి. చక్కగా కూర్చున్నాక ఓంకారం 3 సార్లు ఉచ్ఛరించాలి.

(ఈ ఓంకారం మూడు రకాలు. స్థూల ఓంకారము 2) సూక్ష్మ ఓంకారము, 3) అలౌకిక ఓంకారము. (ఈ స్థూల, సూక్ష్మ ఓంకారాలకు అతితమైనది అలౌకిక ఓంకారం). ఆకార, ఉకార, మకారములే ఓంకారం. ప్రకృతి సదా జపించే ఓంకారాన్ని స్థూల ఓంకారమని, ధ్యానం తీవ్రస్థాయికి చేరినపుడు మన మనస్సులో మారుమ్రోగే ఓంకారాన్ని దివ్వ ఓంకారమని అంటారు. మనం క్రమం తప్పకుండా, నిరంతరం ఓంకారాన్ని వదలకుండా పట్టుకుంటే మన ప్రయత్నం లేకపోయినా మనకు వినిపించేది సూక్ష్మ ఓంకారం. ఈఓంకారం దివ్వమైంది. ఇది అనుభవంలోకి వస్తే అనిర్వచనీయమైన ఆనందం లభిస్తుంది. ఇది ఓంకారం యొక్క ప్రాముఖ్యత.




ఓంకారాన్ని 3 సార్లు ఉచ్చరించాక ముక్కు రెండు ద్వారాలలో ఏదో ఒక ద్వారం ద్వారా మెల్లగా గాలిని పీల్చి పొట్టలో నింపి ఎంతసేపు సుఖంగా ఆపగలిగితే అంతసేపు ఆపి రెండవ ముక్కు రంధ్రం ద్వారా మెల్లగా గాలిని బయటకు వదలాలి. ఇలా చేసినట్టయితే ఒకసారి ప్రాణాయామం చేసినట్టవుతుంది. ఇలా మూడుసార్లు చేసాక మెల్లగా కళ్ళు తెరచి ఆసనాలు ప్రారంభించాలి (గురుముఖం ద్వారా ఆసనాలువేయాలి). అలాగే సూర్య నమస్కారాలు కూడా చేయాలి. ఇందులో ముఖ్యమైనవి మూడింటి గురించి తెలుసుకుందామా!

ఇందులో కొన్ని ముఖ్యమైన ఆసనాలు వేసినట్టయితే కొన్ని దీర్ఘకాలిక వ్యాధులకు అద్భుతమైన ఫలితం వస్తుంది.

**1) సర్వాంగాసనము :** ఇది థైరాయిడ్ గ్రంధిని అభివృద్ధి పరచి, ఊపిరి తిత్తులకు, గెండెకు బలమును ఇచ్చివెన్నెముకకు శక్తిని ఇస్తుంది.

**2) అర్థమత్స్యేంద్రియాసనము :** ఇది వేస్తే వెన్నముక గట్టిపడటం, మధుమేహాన్ని (షుగర్‌ని) కంట్రోల్ చేస్తుంది. అలాగే బి.పిని కూడా కంట్రోల్ చేస్తుంది.

**3) పశ్చిమోత్తాసనము :** ఇది పొత్తి కడుపులో కండరాల్ని, అవయవములను బలంగా చేసి జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది. ఇది ఆకలిని కూడా పుట్టిస్తుంది.

ఇలాగ పన్నెండు ఆసనాలు వున్నాయి. అలాగే సూర్య నమస్కారాలు కూడా చేసినట్టయితే మంచి ఆరోగ్య విషయంలో మంచి ఫలితాలు పొందవచ్చు.

అలాగే మనం ఔషధ సేవనం – మందులు వేసుకునేప్పుడు, తీర్థం తీసుకునేటప్పుడు, ఆపదలు తొలగించుకోవటానికి, గురు ప్రార్థన, ఇలా కొన్ని శ్లోకాలు మిరూ నిత్యం పారాయణ చేస్తే చక్కటి శుభ ఫలితాలు మనం పోందవచ్చు.

(సశేషం)

రాష్ట్రపతి పదవికి

## పోటీ చేసే అర్హత కోవింద్‌కు లేదు



**రా.వా.ప్రతినిధి, విజయవాడ :** ముస్లింలు, దళితుల గురించి అవహేళనగా మాట్లాడిన రామ్‌నాథ్ కోవింద్‌కు రాష్ట్రపతి పదవికి పోటీ చేసే అర్హత లేదని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మీరా కుమార్‌కు రాష్ట్రపతికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. అలాగే మీరాకుమార్‌కు మద్దతివ్వాలని వైసీపీ, టీడీపీ నేతలపై ఒత్తిడి తెస్తామన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆత్మ విమర్శ చేసుకొని ఓటు వేయాలని రఘువీరారెడ్డి అన్నారు.

## 'రద్దు' నోట్ల మార్పిడికి మరో అవకాశం


**జులై 20 లోగా ఆర్బీఐకి జమ : ప్రభుత్వం**

**న్యూఢిల్లీ :** పెద్దనోట్ల రద్దు మార్పిడి విషయంలో భారత ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అయితే ఈ అవకాశం పౌరులకుకాక, వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, తపాల కార్యాలయాలకు పరిమితం చేయడం విశేషం. దేశంలోని వాణిజ్య, సహకార బ్యాంకులు, తపాల కార్యాలయలూ తమ ఖజానాల్లో భద్ర పరిచిన రద్దయిన పెద్ద నోట్ల– రూ 500, రూ,1,000–ను ఏదేవి ఆర్బీఐ దగ్గర జమ చేయడం ద్వారా మార్పిడి చేసుకోవచ్చని ప్రభుత్వం వెల్లడించింది. రద్దయిన పెద్ద నోట్ల మార్పిడికి ప్రభుత్వం కల్పించిన రెండవ దఫా అవకాశం ఇదది. మొదటి సారి కల్పించిన అవకాశం గడువు డిసెంబరు 31,2016తో ముగిసిన సంగతి తెలిసిందే.

తాజా నిబంధనలు అమల్లోకి వచ్చిన 30 రోజుల్లోగా బ్యాంకులు, సహకార, జిల్లా సహకార బ్యాంకులు, తపాలా కార్యాలయాలూ వాటికి చేరువలోని ఏదేని ఆర్బీఐ దగ్గర డిపాజిట్టు చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, ఇంతకు మునుపు అవకాశమిచ్చిన గడుపులోగా రద్దయిన పెద్ద నోట్లను ఎందుకు మార్పిడి చేసుకోలేక పోయారన్న ప్రశ్నకూ సంబంధిత డిపాజిట్లు సంస్థలు సహేతుక కారణాన్ని స్పష్టంగా చేయాలని ఆదేశించింది. నగదు నోట్ల ముద్రణ, చలామణీ జరిపే అతి పెద్ద దేశంగా భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. ఐదు సంవత్సరాలు కిందట 64.58బిలియను నోట్ల మార్పిడి జరిగిన దేశంలో ప్రస్తుతం 90.27బిలియను నోట్లు చలామణీ అవుతున్నాయి. పెద్ద నోట్లను రద్దు చేసిన 2016 నవంబరు 8 నాటికి దేశీయ ఆర్థిక వ్యవస్థలో మొత్తం రూ.17.7 లక్షల కోట్ల విలువైన నగదు చలమణీలో ఉంది. ఇందులోనే ప్రభుత్వం రద్దు చేసిన రూ.500, రూ.1,000ల పెద్ద నోట్లూ ఉన్న సంగతి తెలిసిందే. కాగా డిసెంబరు 10,2016 నాటికి బ్యాంకుల దగ్గర మొత్తం రూ.12.44 లక్షల కోట్లు మాత్రమే పోగు పడినట్లు డిసెంబరు 13,2016న జారీ చేసిన ప్రకటనలో ఆర్బీఐ సంగతి తెలిసిందే.

ఈ పాఠశాల

## చినుకు పడితే చెరువే



**రా.వా.ప్రతినిధి,మచిలీపట్నం** :మచిలీపట్నం లక్ష్మణాపురంలోని ప్రభుత్వ పాఠశాల అనంత జై హింద్ తీరేవేరు. స్థానికులు సాయంత్రం వేళ తమ పశువులను అక్కడే కట్టేస్తారు. ఉదయాన్నే అక్కడ పనిచేసే ఇద్దరు టీచర్లు పేడ తీసి శుభ్రం చేయటం రోజు వారీ తంతు. కూలీ తీసుకొని ఇక్కడ పాఠశాలను శుభ్రం చేయడానికి ఎవరూ ముందుకు రారు. ఇక చినుకుపడితే ఆపాఠశాల చెరువే చుట్టూ నీళు ,, పిచ్చి చెట్లు ఉండటం ఎంతో ప్రమాదకరం. ఈ పాఠశాలలో ఇద్దరు టీచర్లు పనిచేస్తున్నారు. వర్షం పడటం వల్ల నీరు తరగతి గదిని, చుట్టూ చేరుతుంది. ఉపాధ్యాయులు తరగతి గదిని శుభ్రం చేస్తారు. 1969 లో ప్రారంభమైన ఈ పాఠశాలలో 26 మంది విద్యార్థులు ఉన్నారు. అందరూ నిరుపేద కుటుంబాల నుండి వచ్చినవారే. స్కూలు కరస్పాండెంట్ బి.సంతోష్ ఎప్పుడూ అందుబాటులో ఉండరు. స్కూలు భవనం నిర్మాణానికి ఏ విధమైన ప్రణాళిక లేదంటున్నారని అక్కడి ఉపాధ్యాయులు సి.రాజ్యలక్ష్మి,పి.వి. నిరంజనలు తెలిపారు. అనారోగ్యకరమైన వాతావరణంలో విద్యనభ్యసించవలసిన పరిస్థితి ఉండటం,ఎంతో విచారకరం. ఒకవేళ ఎక్కువ వర్షాలు పడినప్పుడు స్థానికంగా ఒక గదిని అద్దెకు తీసుకుని తరగతి నడుపుతున్నామన్నారు. గత సంవత్సరంలో పై కప్పు పడిపోవటంతో తామే రూ.30 వేలు ఖర్చుపెట్టె మరమత్తులు చేయించామన్నారు. మున్సిపాలిటీ తాగు నీటిని రెండు ట్యాంకులలో భద్రపరచి వారం వరకు వాడుకుంటున్నామన్నారు. ఈ ప్రాథమిక పాఠశాలకు విద్యాశాఖ అధికారులు ఎటు వంటి తనిఖీలు చేయటకపోవడం చాలా దారుణమని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులను వాకబు చేస్తే ఈ పాఠశాల పరిస్థితి గురించి తెలియదన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ మచిలిపట్నంలో ఉన్న ఈ స్కూలు ఎక్కువ పేద విద్యార్థులు చదువుకుంటానికి ఆసక్తి కనపరుస్తున్నా స్కూలు వాతావరణం బాగాలేకపోవడంతో పిల్లలు రావడం లేదని ఉపాధ్యాయులు తెలిపారు. తక్షణమే విద్యాశాఖాధికారులు స్పందించి తగు ప్రభుత్వ సహాయం అందించి స్కూలును అభివృద్ధి చేయాలని స్థానికులు, టీచర్లు కోరుకుంటున్నారు.

## అధికారిక కార్యక్రమంలో బీజేపీ నేత



**అనంతపురం:** అధికారిక కార్యక్రమంలో ఒక పార్టీ నేత కూర్చోవడం చర్చనీయాంశమైంది. బీజేపీలో రాష్ట్రస్థాయి నాయకుడు, యువజన విభాగానికి అధ్యక్షుడు విష్ణు వర్ధన్‌రెడ్డి అధికారిక సమావేశంలో దర్జాగా కూర్చోవడం దానికి అధికారులు మౌనం వహించడం కలకలం రేపుతోంది. ఈ సంఘటన మండల కేంద్రమైన తాడిమర్రిలో శుక్రవారం చోటుచేసుకొంది. స్థానికంగా ప్రభుత్వ ఆస్పత్రి శంకుస్థాపనకు వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వచ్చారు. అనంతరం అక్కడే చంద్రన్న రంజాన్ తోఫా పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ అధికారిక కార్యక్రమంలో వేదికపై మంత్రితో పాటు ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆశీనులయ్యారు. వేదికపై ఎమ్మెల్యే పక్కసీటులో ఎటువంటి అధికారిక హోదా లేని విష్ణు వర్ధన్‌రెడ్డి ఆశీనులు కావడం పలువురిని ఆశ్చర్యపరచింది.

## జూలై 17 నుంచి పార్లమెంటు సమావేశాలు

**న్యూఢిల్లీ:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు వచ్చేనెల 17 నుంచి ప్రారంభం అవుతాయి. అదే రోజు రాష్ట్రపతి ఎన్నికలు కూడా జరుగుతాయి. జూలై 17 నుండి ఆగస్టు 11 వరకు వర్షాకాల సమావేశాలు నిర్వహించాల్సిందిగా పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ) సిఫారసు చేసినట్టు కమిటీ వర్గాలు వెల్లడించాయి. ఎన్డీయే తరపున రాష్ట్రపతి అభ్యర్థిగా రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అనంతరం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేత ృత్వంలో సీసీపీఏ భేటీ అయింది. పార్లమెంటు సమావేశాల మొదటి రోజు దివంగత ఎంపీలు వినోద్ ఖన్నా(లోక్‌సభ) , పల్లవి రెడ్డి (రాజ్యసభ) లకు ఇరుసభలు నివాళి అర్పించనున్నాయి. దీంతో ఆరోజు పార్లమెంటు కార్యకలాపాలు జరిగే అవకాశం లేదు.

# సామాన్యుడిపై జీఎస్టీ గుదిబండ

ప్రధాని మోడీ మహా వాక్చాతుర్యం గల వ్యక్తి.. వందరోజుల్లో ప్రతిపేదవాడి బ్యాంకు ఎకౌంట్లో రూ. 15 కోట్లు వేస్తానని పేదలకు ఆశలు పెంచి, ఏడాదికి కోటి ఉద్యోగాలని యువతరానికి గాలం వేసి, బీజేపీ పార్టీ విజయం సాధిస్తే స్వామినాథనన కమిటి సిఫార్సులను అమలు చేస్తామని రైతులకు వరాలిచ్చి, ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా మూడేళ్ల పదవీకాలాన్ని ముగించినందుకు సంబరాలు చేసుకున్న పార్టీ అది. అంతేకాదు, దేశంలోని నల్లధనం వెలికితీస్తామని , ఉగ్రవాదులు, తీవ్రవాదులు, ఆటంకవాదులకు నిధులు అందకుండా చేస్తానికి నవంబరు 8 అర్ధరాత్రి నుంచి పెద్దనోట్లను రద్దుచేసి రైతులను, సామాన్యులను కష్టాల కడగండ్లు చేసిన పాలన అది. ప్రస్తుతం వస్తుసేవాపన్నులు ( జీఎస్టీ)తో దేశాభివృద్ధి జరిగి ప్రగతిపథంలో పయనిస్తుందని,సామాన్యుడికి అవసరమైన అన్ని అత్యవసర సరుకుల రేట్లు తగ్గుతాయని బుకాయిస్తూ జూన్ 30 అర్ధరాత్రి నుంచి ఇంతింత పన్ను వేసి పండుగ చేసుకోబోతోంది. సామాన్యుడు మాత్రం గుండెను చిక్కబట్టుకొని బిక్కుబిక్కు మంటున్నాడు.

విశేషమేమంటే నిత్యావసర సరుకులైన బియ్యం, పప్పులు, ఉప్పులు, నూనెలు బెల్లం, మైదాపిండి, పాలపొడి,పెరుగు, మజ్జిగ లు లూజు కొంటే పన్ను పన్నులు తగ్గుతాయట.. అదే బ్రాండెడ్ కొంటే పన్ను పడుతుందట... ఇదేమీ అన్యాయం..ఇదివరలా నూనెకోసం సీసా తీసుకెళ్లడం, బియ్యానికి సంచి తీసుకెళ్లడం, మజ్జిగ పోయించుకుంటానికి లోటాలు తీసుకెళ్లడం ఎంత పల్లెటూర్లో అయినా సాధ్యపడుతుందా ? ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు దాసోహం చేస్తూ, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుంటే టీవీల్లో ఈ బ్రాండు వాడండి.. ఆ బ్రాండు వాడండీ అంటూ ప్రకటనలు వేసి చంపుతున్నాయి. ఒకవేళ ఖర్మకాలి మనం కొందాం అన్నా ఈ వస్తువుల్లో ఏ ఒక్క వస్తువైనా లూజు అమ్మే ఒక్క కొట్టు ఉందా చెప్పండి .. నగరాలు, పట్టణాలు, పల్లెలతో సహా దేశం అంతటా మాల్స్ విస్తరించిన ఈ రోజుల్లో లూజు వస్తువులపై పన్నుమినహాయింపును కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించడం ఎంత దారుణం..ఇక జీఎస్టీతో తగ్గబోయే వస్తువుల్లో ఇనన్స్టంటన పుడన మికన్స ఎలఎఫీజీ వంట గ్యాసు, టూత్ పౌడర్, టూత్‌పేస్టు, ప్లాస్టిక్ టార్పోలిన్లు, స్కూల్ బ్యాగులు, ఎక్సైజ్‌బుక్స్, నోటుపుస్తకాలు, గాలిపటాలు, డ్రాయింగ్‌పుస్తకాలు, సిల్క్ , ఉన్ని రూ. 500 తక్కువ ధరలుగల పాదరక్షలు, హెల్మెట్, చెంచాలు, ఫోర్కులు, కళ్లద్దాలు, గరిటెలు, 15 హెచ్‌పీని మించని ఫిక్స్‌డ్ డీజిల్ ఇంజన్లు, ట్రక్టర్ల టైర్లు, ట్యూబులు తగ్గనున్నాయని తెలిపింది. ఇంకా నోటుపుస్తకాలు, అల్యూమినియం ఫాయిల్సు, అగరబత్తీలు, కర్పూరం, నూలు ఒత్తులు తగ్గనున్నాయి.

### ఫ్యాన్లపై భారం



సామాన్యుడి జీవితంలో భాగమైన ఫాన్లపై 28 శాతం జీఎస్టీని విధించింది. అంటే సామాన్యుడు కనీసం ఫ్యానుగాలిని పీల్చే అర్హతలేనివాడిగా చేసింది ఎన్‌డీఏ ప్రభుత్వం. దీంతో దేశంలో రూ. 6వేలకోట్ల వ్యాపార లావాదేవీలు కలిగిన పంఖాల పరిశ్రమ ఆందోళనల్లో ఉంది. ఎయిర్ కండీషన్లు, ఫ్యాన్లను ఒకే పరిధిలోకి తెచ్చింది ప్రభుత్వం. ఫాన్లను 12 శాతం పన్ను పరిధిలోకి తేవాలని భారత ఫ్యాన్ల ఉత్పత్తిదారుల సంఘం కోరుతోంది. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోలేక పోతే కనీసం నాలుగు నుంచి ఐదు శాతం పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

### హోటళ్లు, రెస్టారెంట్లపై పన్ను వెనక్కి



హెూటళ్లు, రెస్టారెంట్లపై విధించిన 28 శాతం పన్నును కేంద్రం వెనక్కు తీసుకుంది. రెస్టారెంట్లపై 18 శాతం పన్ను, హెూటల్ బిల్లు రూ. 2,500 లోపు ఉంటే 18 శాతం, 7,500 దాటితే 28 శాతం పన్ను విధించనుంది. రాష్ట్రాలు నిర్వహించే లాటరీలపై 12 శాతం, ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే లాటరీలపై 28 శాతం పన్ను ఉంటుందన్నారు.





కేంద్రం దివ్యాంగులను కూడా వదల్లేదు.. కుంటి, చెవిటి,గుడ్డోళ్ల వీల్‌ఛైర్లు, ఇతర ఉపకరణాలపై 5 శాతం పన్ను విధించగా, వినికిడి యంత్రాలపై 12 శాతం, బ్రెయిలీ టైప్‌రైటర్‌పై 18 శాతం, బ్రెయిలీ వాచ్‌లపై 12 శాతం పన్నువిధించింది.

### చేనేతపై పిడుగు



దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఆధారపడే చేనేతపై కేంద్రం గుడ్లురిమింది. నిన్నటి వరకూ రూ.500 ధర కలిగిన చీరకు ముడిసరుకులు రూ.300 అయితే జీఎస్టీ ప్రభావంతో రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా పెరగనుంది. నెల్లూరు జిల్లాలో చేనేత రంగం ఆధారంగా సుమారు 13 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరిలో సుమారు 71,565 మంది చేనేత, అనుబంధ రంగాల్లో పనిచేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 5,500 చేనేత మగ్గాలు ఉండగా, ఒక్క వెంకటగిరిరిలోనే దాదాపు 2,610 వరకు ఉన్నాయి. వెంకటగిరి,పాటూరు, చెన్నూరు, మన్నారు పోలూరు, బుచ్చిరెడ్డిపాళెం, సౌత్‌మోపూరు, సంగం, కావలి యడ్లవల్లి,నారాయణరెడ్డిపేట,గుమ్మళదిబ్బ తదితర గ్రామాల్లో చేనేత సహకార, సహకారేతర రంగాల్లో కార్మికులు ఎక్కువ పనిచేస్తున్నారు.

ఏటా సగటున చేనేత వ్యాపారం రూ.100 కోట్లకు పైనే సాగుతుంది. ప్రస్తుతం నూలుపై 5 % జీఎస్టీ విధించడంతో రూ.అయిదుకోట్ల మేర భారం పడనుంది. దీంతో చేనేత మరింత సంక్షోభంలో చిక్కుకునే పరిస్థితులు నెలకొన్నాయని చేనేతరంగ నిపుణులు అంటున్నారు.గతంలో చేనేతలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పట్టుపై రాయితీ ఇచ్చేది. పట్టుచీర తయారుచేసే కార్మికునికి ప్రభుత్వం రూ.600 చొప్పున రాయితీ ఇచ్చేది. మూడేళ్లుగా చేనేతలకు ఈ రాయితీ నిలిపివేసింది. కంద్ర ప్రభుత్వం పన్ను ఉపసంహరించు కోకపోతే చేనేత పరిశ్రమ మరింత సంక్షోభంలోకి వెళ్లకు తప్పదు.

ఇప్పటివరకు దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులు స్థానిక సంస్థల పన్నులు, సుంకాలను అన్నింటినీ కలిపి ఏకీకృతం చేసి దేశవ్యాప్తంగా ఒకే పన్న విధానాన్ని అమలు చేసేందుకు పరోక్ష పన్నుల రంగంలో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యాచరణనే వస్తుసేవల పన్ను (జీఎస్టీ) గా వ్యవహరిస్తున్నారు.

### ఫార్మారంగానికి శాపం



ప్రస్తుతం ప్రాణరక్షణ మందులపై 9 శాతం ఉన్న పన్నులను జీఎస్టీతో 12 శాతానికి పెరుగుతోంది. కొన్ని మందులను మాత్రం 5 శాతం పన్నుల్లో ఉంచారు. మలేరియా, హెచ్‌ఐవీ, ఎయిడ్స్ క్షయ ఔషధాలు, మధుమేహం మందులను ఐదు శాతం పన్నును అమలు చేయనుంది. ఇదివరలో వీటిపై 4శాతం పన్నులు ఉండేవి. నికోటిన్ పోలాక్రిలెక్స్‌గమ్ , నికోటిన్ గమ్స్‌పై 18 శాతం జీఎస్టీ ఉంది. ఆయుర్వేద మందులపై 12 శాతం పన్నులు అమలు చేయడంతో ఆ మందులు ఇకపై ప్రియం కానున్నాయి. జీఎస్టీ 12 శాతం పైబడి ఉంటే ఔషధరంగం ఒడిదుడుకులకు లోనవుతుంది. దీనితో వినియోగదారులకు భారం పెరుగుతుంది.జీఎస్టీ అమలు ద్వారా ఫార్మారంగానికి దీర్ఘకాలంలో ఒనకూడే ప్రయోజనాలపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి.జీఎస్టీ అమలుతో సరకుల రవాణా కంపెనీలు కలవరపడుతున్నాయి. ఈ విధానంలో ప్రతిపాదించిన విధంగా ఈ-వే బిల్లులు తీయడమంటూ జరిగితే జీఎస్టీ స్ఫూర్తికే విఘాతం కలిగిస్తుందని రవాణా పరిశ్రమ ఆందోళన చెందుతోంది. 2016లో ప్రపంచంలోని అత్యుత్తమ సరకుల రవాణా దేశాల జాబితాలో 19వ స్థానంలో ఉన్న 35 దేశాల్లో భారత్ ఒకటి. ప్రతివస్తువు చేతులు మారే ప్రతిసందర్భంలోనూ ధృవీకరణ పత్రం (ఈ-వేబిల్) సిద్ధం చేయడమంటే రోజుకు మూడు కోట్ల పార్శిళ్లకు 10 వేల ఈ వేబిల్లులు తీయాల్సి రావడంతో రూ.20 వేల కోట్లకు విస్తరించిన పరిశ్రమకు పెనుభారంగా మారనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### బంగారం



భారతీయులకు ఎంతో ఇష్టమైన బంగారంపై 3 శాతం జీఎస్టీ విధించింది. వజ్రాలు,తినే బిస్కెట్లు, రూ. 500 లోపు పాదరక్షలపై 5శాతం, అంతకు పైబడితే 18 శాతం పన్ను విధించింది. దీంతో పాటు రాష్ట్రాల వ్యాట్ కూడా ఉంటుంది. రెడీమేడ్ వస్తువులపై 12 శాతం పన్ను, కాటన్ మిల్లు వస్త్రాలపై 5 శాతం, బీడీలపై అత్యధిక పన్ను 28 శాతం పన్నులు విధించారు.

# జీఎస్టీ వాయిదా వేయండి



జీఎస్టీ అమలు గడువు సెప్టెంబరుకు పెంచాల్సిందిగా కోరుతూ విమాన యాన మంత్రిత్వశాఖ, ఆర్థికమంత్రిత్వ శాఖ రెవెన్యూ కార్యదర్శికి లేఖ రాసింది. జూలైలో పన్నులను అమలు చేయడం కష్టమని పేర్కొంటూ అంతర్జాతీయ, కనెక్టింగ్ విమానాలకు ఒకే పన్ను రేటు అమలు చేయాలని కూడా పేర్కొంది. దేశీయ విమానయాన సంస్థలైన జెట్‌ఎయిర్‌వేస్ సహామరికొన్ని దేశీయ విమానాలు తమకుకొంత సమయం కావాలని కోరాయి.

## వైభవంగా జీఎస్టీ ప్రారంభోత్సవానికి సన్నద్ధం

అర్ధరాత్రి స్వతంత్ర్యంలా ఈనెల 30 అర్ధరాత్రిన పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంగరంగ వైభవంగా జీఎస్టీని అమలు చేస్తారు. సెంట్రల్ హాల్‌ను ప్రభుత్వం వేదికగా చేసుకోవడం ఇదే మొదటిసారి. ప్రధాన వక్తగా ప్రధాని నరేంద్రమోడీ ఉంటారు. రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీని ఆహ్వానించారు. మాజీ ప్రధానులు మన్మోహన్‌సింగ్, దేవగౌడ, ఉపాధ్యక్షుడు హమిద్ అన్సారీ అన్ని రాష్ట్రాల సీఎంలు, ఆర్థిక మంత్రులు, జీఎస్టీ మండలిసభ్యులు అతిధులుగా హాజరవుతారు. జీఎస్టీతో అమలుతో స్థూల దేశీయ ఉత్పత్తి 2 శాతం పెరుగుతుందని, వ్యాపారావకాశాలు సులభతరం అవుతాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## గృహరుణాలకు జీఎస్టీ లేదు



బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థలు తామిచ్చే రుణాలకు వడ్డీ రేటును నిర్ణయించ డంతోపాటు డాక్యుమెంటేషన్ ప్రాసెసింగ్ చార్జీల పేరిట కొంత రుసుం వసూలు చేస్తాయి. జీరోశాతం వడ్డీపై వినియోగ వస్తువుల రుణాలు ఇచ్చే సంస్థలు కూడా ఈ ఛార్జీలను మాత్రం వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నాయి. ఇప్పటివరకు ఈ చార్జీలు 15 శాతం ఉండగా, ఇకపై 18 శాతం వసూలు చేస్తారు. అంటే అదనంగా 3 శాతం అదనపు భారం పడుతుంది. ఇదికూడా రుణం తీసుకునేప్పుడు ఒకేసారి వసూలు చేసే చార్జీలపై విధించే పన్నే.. నెలవారీ వాయిదాల కింద అసలులో కొంతవడ్డీ కలిపి చెల్లిస్తుంటాం. దీనిపై ఎటువంటి పన్ను ఇపుడు వసూలు చేయడం లేదు. జీఎస్టీలోనూ పడదని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఊదా : రూ. 1 రుణం తీసుకుంటే రూ. 1000-2000 ప్రాసెసింగ్ చార్జీ అవుతుంది. దీనిపై సేవాపన్నుగా రూ. 150 -300ఇప్పుడు వసూలు చేస్తున్నారు. ఇకపై రూ. 180 నుంచి 360 వరకు పెరుగుతుంది. అందువల్ల వాహన, వినియోగ ఉత్పత్తుల రుణవ్యాపారంపై జీఎస్టీ ప్రభావం పెద్దగా ఉండదనే అంచనాలు ఉన్నాయి.

## బ్యాంకులు




రకరకాలుగా ఉన్న పన్నువిధానాన్ని జీఎస్టీతో ఒకే పన్నువిధానానికి మార్చడం వెంటనే సాధ్యంకాదని, తమ సిబ్బందికి దీనిపై శిక్షణా తరగతులు నిర్వహించాలని బ్యాంకులు కోరుతున్నాయి. వెంటనే అమలు చేయడంతో నోట్లరద్దు పరిస్థితి తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది.

జీఎస్టీతో రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని ఐదేళ్లవరకు కేంద్రం ఇస్తుంది. అయితే మద్యాన్ని జీఎస్టీ పరిధిలోకి తీసుకు రాలేదు. దీంతో తెలుగురాష్ట్రాల్లో మందుబాబులు స్వైర విహారం చేస్తున్నారు. మద్యం వినియోగంలో ఏపీ వాటా13.61 శాతంతో దేశంలోనే ముందుంది.

## జీఎస్టీ వరల్డ్



ఆస్ట్రేలియా -10%,
బహ్రైన్ -5%,
కెనడా -15%,
చైనా -17%,
జపాన్ -8%,
కొరియా-10%
కువైట్ -5%,
మలేషియా -6%,
మారిషస్ -15%,
మెక్సికో - 16%,
న్యూజిల్యాండ్ - 15%,
రష్యన్ ఫెడరేషన్ -18%,
,సౌత్ఆఫ్రికా -14%
యుఎఇ -5%,
వియత్నం -10%
జింబాబే -15%.
మయన్మార్ -3%,
ఫిలిప్పీన్స్ -12%,
సింగపూర్ -7%
థాయ్‌ల్యాండ్ -7%,
అమెరికా (యుఎస్ఏ -7.5%,
భారతదేశం -28%

**భారత్ దూసుకు పోతుందని రాజకీయ నాయకులు ఊదరగొడుతూ, ప్రంచంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోలు ప్రత్యేక పన్నును 33 శాతం వసూలు చేస్తున్నారు.**



## రైతుకు తప్పని జీఎస్టీ భారం

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, వారిని ఉద్ధరిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో అదే రైతన్న నడ్డివరిచే చర్యలకు పూనుకుందని అగ్రిబయోటెక్ మాన్యుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ విమర్శించింది. ఇది వరకు పన్నులేని వ్యవసాయ ఉత్పత్తులపై పన్ను విధించారని, ఉన్నవాటిపై మరింత పెంచారని ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్‌రావు మాట్లాడుతూ ఈ భారీ తయారీ దారుల కంటే అంతిమంగా రైతులపై భారం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వ్యవసాయ ఉత్పత్తులు, వాటి ముడిసరుకులపై సున్నా లేదా 5 శాతం పన్నుకు పరిమితం చేయాలని డిమాండు చేశారు. ఒకే రంగంలోని వివిధ రకాల ఉత్పత్తులపై పన్ను శ్లాబులను నిర్ణయించడంతో ఇబ్బందులను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రైతే రాజు అని చెబుతున్న ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ ఉత్పత్తులపై పెంచిన పన్నును వెనక్కి తీసుకొనేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.








ఎస్ఆర్‌కే గ్రాండ్ హోటల్‌లో మత పెద్దలు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్, రహీమ్ భాషా తదితరులు

# కార్యకర్తలా పనిచేస్తా ..

## బ్రాహ్మణ కార్పొరేషన్ కొత్త చైర్మన్ ఆనంద్‌సూర్య


రా.వా॥ప్రతినిధి, అమరావతి : బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు చైర్మన్‌లా కాకుండా, కార్యకర్తలా పనిచేస్తానని నూతన చైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య అన్నారు. ఐవైఆర్ కృష్ణారావు స్థానంలో నియమితులైన ఆయన శుక్రవారం మధ్యాహ్నం గొల్లపూడిలో ఉన్న కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బ్రాహ్మణ సంక్షేమం అనే నినాదాన్ని తీసుకున్న మొట్టమొదటి సీఎం చంద్రబాబేనన్నారు. 2014 నుంచే బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమాన్ని పొందుపరిచారని, ఇప్పటివరకు విద్యార్థులకు రూ.150 కోట్లు నిధులు వెచ్చించారని, వారికి రూ.10వేల నుంచి రూ.10 లక్షల వరకు ఉపకార వేతనాలను ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. బ్రాహ్మణులతో పాటు అన్ని వర్గాల్లోనూ బీపీఎల్ కుటుంబాలకు ఉండకూడదని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పారు. ప్రస్తుతం అమలుచేస్తున్న విధానాల్లో ఏవైనా లోపాలుంటే గుర్తిస్తామన్నారు. ఐవైఆర్ కృష్ణారావుపై సాటి బ్రాహ్మణుడిగా గౌరవం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి పలు బ్రాహ్మణ సంఘాలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి భారీగా



తరలివచ్చారు. టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కొత్త చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


# 'దక్షిణ భారతదేశ నెపోలియన్' హైదరాలీ

## హైదర్ అలీ (1722-1782)



రాజ్యవిస్తరణ కాంక్షతో రగిలిపోతున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకుల పన్నాగాలకు, ఆ శక్తుల తొత్తులలైన స్వదేశీయులకు వ్యతిరేకంగా పోరాడి 'దక్షిణ భారతదేశ నెపోలియన్' గా ఖ్యాతి గడించిన హైదర్ అలీ 1722లో కర్నాటక రాష్ట్రం దేవనహళ్లి గ్రామంలో జన్మించారు.ఆయన తండ్రి ఫతే ముహమ్మద్ అలీ, తల్లి ముజిదాన్ బేగం. చిన్నతనం నుండి యుద్ధ విద్యలలో ప్రావీణ్యత సంపాదించిన హైదర్అలీ విద్యాగంథంలేక పోయినా కుశాగ్రబుద్ధి,అసమాన ధారణశక్తి, దృఢ సంకల్పం,ఏకకాలంలో పలు పనులను నిర్వహించ గల సామర్థ్యం, ధైర్య సాహసాలు సహజ లక్షణాలు అయ్యాయి.చిన్న వయస్సులోనే ఆయన మైసూరు రాజ్యం సైన్యంలో భర్తీ అయ్యారు.ఆక్రమంలో 1749లో జరిగిన దేవనహళ్లి ముట్టడిలో యున సైనికుడిగా హైదర్ అలీ మైసూర్ రాజ్యం పక్షాన ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రశంసలను అందుకుంది.ఆ కారణంగా మైసూరు రాజ్య మంత్రి నంజరాజ్ స్వయంగా ఆయనను 'ఖాన్' బిరుదుతో సత్కరించి గౌవవించారు.హైదర్ అలీని ఒక చిన్నపాటి సైనికదళానికి నాయకుడ్ని చేశారు.అక్కడి నుంచి మైసూర్ రాజ్యం పక్షంగా జరిగిన ప్రతి యుద్ధం లోనూ హైదర్ అలీ అపూర్వ ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ విజయాలు సాధిస్తూ వచ్చారు.ఆ క్రమంలో 1758లో సర్వసైన్యాధిపతిగా ఎదిగిన హైదర్ అలీ, మైసూరు రాజ్యంలో ఏర్పడిన ప్రత్యేక అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో 1761లో మైసూర్ రాజ్యం పాలకులయ్యారు.సర్వమత సమవర్తనుడైన హైదర్ అలీ అన్నిమతాల పట్ల సమాదరణ చూపారు. జనరంజకంగా సాగుతున్న హైదర్ అలీ ఎదుగుదల నచ్చని మరాఠాలు,నైజాం నావాబు,ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులకు దోస్తులుగా మారి మిద పలుమార్లు దండయాత్రలు చేశారు.తొలిదశలో హైదర్ కొంత నష్టపోయినప్పటికి ఆ తరువాత శతృవును పలు మార్లు చావుదెబ్బ తీసి కంపెనీ సైన్యాధికారులకు సింహస్వప్న మయ్యారు. దుష్టబుద్ధితో హైదర్ ఆలీని రెచ్చగొట్టి ద్వితీయ మైసూరు యుద్ధానికి ఆంగ్లేయులు శ్రీకారంచుట్టగా శత్రువు ఆటకట్టించేందుకు 1780 జూలై మాసంలో కుమారుడు టిపూ సుల్తాన్ సమేతంగా దండయాత్రకు బయలుదేరిన హైదర్ ఆలీ ఆర్కాటును పాదాక్రాంతం చేసుకున్నారు. టిపూసుల్తాన్ ఆంగ్లేయులులను పారద్రోలి మద్రాసుకు 50మైళ్ళ దూరంలో ఉన్న కంజీవరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ అనూహ్య పరాజయాలతో భయంకంపితుడైన గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ అదనపు బలగాలను, అవసరానికి మించిన ధనమిచ్చి సర్వసైన్యాధ్యక్షుడు సర్ ఎర్ కూటేను మీదకు ఉసిగొల్పాడు. ఒకవైపున విదేశీ శత్రువుతో పోరాడుతుండగా పాలెగాండ్లు, మలబారు నాయర్లు, నిజాం నవాబు మద్దతుతో తిరుగుబాటును ప్రకటించినా హైదర్అలీ, కుమారుడు టిపూసుల్తాన్ వారిని విజయవంతంగా ఎదుర్కొన్నారు. ఈ విధంగా అద్భుత విజయాలతో అప్రతిహతంగా ముందుకు సాగుతున్న యోధుడు హైదర్ అలీ యుద్ధభూమిలో అనారోగ్యం బారినపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా నరసింగరాయిని పేట వద్ద 1782 డిసెంబరు 7న హైదర్ అలీ కన్నుమూశారు.

(ముస్లిం స్వాతంత్ర్య సమరయోధులు పుస్తకం నుంచి)


Syed Naseer Ahamed
Mobile: 9440241727.
E-mail: naseerahamedsyed@gmail.com

# లంచావతారులకోసం 'జైలు

- అవినీతి నిర్మూలనే లక్ష్యం
- ఫరుఖాబాద్ జిల్లా మెజిస్ట్రేట్

**లక్నో :** 'కారాగారం అంటే ఏమిటి... అక్కడ జీవితం ఎలా ఉంటుందో వెళ్లి చూడండి ఆపై అవినీతిని పాల్పడాలా లేదా అన్నది స్వయంగా నిర్ణయించుకోండి' అంటూ ప్రభుత్వ అధికారులకు ఫరుఖాబాద్ జిల్లా మెజిస్ట్రేట్ సూచించింది. అవినీతిని పాల్పడకుండా అధికారులను నిలువరించే ఉద్దేశంతో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు జిల్లా మెజిస్ట్రేట్ రవీంద్రకుమార్. ఖైదీలతో మాట్లాడేందుకుగాను మొత్తం 576 మంది ప్రభుత్వోద్యోగులు, అధికారులను ఫరుఖాబాద్ సెంట్రల్ జైలుకు పంపారు. కటకలాల పాలైతే ఎలా ఉంటుందో వారిని అడిగి తెలుసు కోమన్నారు.'ఇటీవల అవినీతికి పాల్పడిన ఆరుగురు ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేశా. చర్యల్లో భాగంగా దర్యాప్తు అధికారిని నియమించినప్పటికీ అవినీతి పెరిగే అవకాశాతు మెండుగానే ఉన్నాయి. అధికారు లకు తమ బాధ్యతను గుర్తు చేసి, వారిలో కర్తవ్య భావాన్ని మేల్కోడమే అవినీతి నిర్మూలనకు ఉత్తమ మార్గం. దాంతో వారు అవినీతికి పాల్పడకుండా ఉంటారు. అని జస్టిస్ కుమార్ అన్నారు. ప్రభుత్వ అధికారులను 'జైలు పర్యాటకానికి'(జైలు టూరిజం) పంపడంపై స్పందిస్తూ రాష్ట్రానికి చెందిన 88 ప్రభుత్వ ఉద్యోగులు ఫరుఖాబాద్ సెంట్రల్ జైలులో శిక్షను అనుభవిస్తున్నారని అన్నారు. అవినీతి అధికారులను కట్టడి చేసేందుకు 'జైల్ టూరిజం' కొత్త మంత్రమన్నారు. జైలు శిక్షను అనుభవిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఇతర ఖైదీలతో మాట్లాడి వారి జైలు అనుభవాలను తెలుసుకోవాలని సూచించి 576 మంది ప్రభుత్వ అధికారులను అక్కడకు పంపాం. కటకటాల వెనుక ఉంటే ఎఆ ఉంటుందో వారికి తెలియాలన్న ఉద్ధేశంతోనే ఇలా చేశ్శాం. జైలు జీవితాన్ని అక్కడ పరిస్థితులను కళ్లారా చూసిన తర్వాతైనా వారిలో మార్పు వస్తుందని, అవి ఆవినీతికి పాల్పడబోరని ఆశిస్తున్నాం' అని మెజిస్ట్రేట్ కుమార్ వివరించారు. జైలును సందర్శించిన వారిలో భూ వ్యవహారాలను చూసుకునే 'లేఖ్‌పాల్స్' (రెవెన్యూ అధికారులు), ఆహార వస్తువులు సరఫరాను చూసుకునే రేషన్ షాపులలయజమానులు, గ్రామస్థాయిలో వివిధ పథకాల ఆమలును చూసుకునే పంచా యతీ అధికారులు ఉన్నరు. కొన్ని విభాగాల ఉన్నతాధికారులు కూడా జైలును సందర్శించారు. ఎట్టిపరిస్థితుల్లోను అవినీతిని సహించేది లేదని కుమార్ స్పష్టంచేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న అవినీతిపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. యూపీని అవినీతిరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. అవినీతి నిరోధక సంస్థ(ఏసీఓ) పనితీరును ఆయన ప్రశ్నించారు. ఈ సంస్థను పునరుద్దరించాలన్నారు. ఇటీవల అవినీతి ఆరోపణలతో చౌండాలీలోని ఓ రోడ్డు రవాణా అధికారి అరెస్తు కాగా లంచాలు తీసుకునే అనేక మంది పోలీసులు పట్టుబడ్డారు.

# కాశ్మీర్‌కు లక్ష ప్లాస్టిక్ బుల్లెట్లు, పావా తూటాలు

**న్యూఢిల్లీ :** కేంద్రప్రభుత్వం తాజాగా ఒక లక్ష ప్లాస్టిక్, బుల్లెట్లు, కారం నింపిన పావా తూటాలను కాశ్మీర్‌కు రవాణా చేసింది. అక్కడ హింసాత్మక పరిస్థితులను నియంత్రించేందుకుగాను వీటిని భద్రతా బలగాలకు పంపింది. రసాయలనాలతో కూడిన పావా తూటాలకన్నా ఓలియోరెసిస్‌తో తయారుచేసిన కొత్త తూటాల ఘాటు ఎక్కువ. పెల్లెట్‌గన్లతో పోల్చితే భారీగా సరఫరా చేసినప్పటికీ ప్లాస్టిక్ బుల్లెట్లతో ముప్పు తక్కువగానే ఉంటుంది. వేలాది బుల్లెట్లతో విస్తృతంగా ట్రయిల్స్ నిర్వహించిన తర్వాత వీటిని తయారు చేసినట్టు కేంద్ర హోంశాఖ వర్గాలు వెల్లడించాయి. అల్లరిమూకల నియంత్రణకు పెల్లెట్ గన్నులను వాడేందుకు ముందుగా ప్లాస్టిక్ బుల్లెట్లను వాడాలని భద్రతా సిబ్బందికి సూచించినట్లు శాఖాధికారి ఒకరు తెలిపారు. ఏకే 47 రైఫిళ్లఓకి సింగిల్ షాట్ మోడ్‌లో ప్టాస్టిక్ బుల్లెట్లను ఫైర్ చేయోచ్చు కానీ బర్ట్ మోడ్‌లో అదిసాధ్యం కాదని సీఆర్‌పీఎఫ్ అధికారి ఒకరు వివరించారు. ఆందోళన కారులను చెదరగొట్టేందుకు భద్రతా బలగాఉ బాప్పవాయువు, పావా తూటాలు, రబ్బర్ బుల్లెట్లను వినియోగిస్తున్నారు. పెల్టెం గన్నుల తూటాల్లో వందలాది చిన్న మెటల్ బాల్స్ ఉంటాయి. వీటిని మితిమీరి వాడడమే కాశ్మీర్ అనిశ్చితికి దారితీసింది. హిజ్బుల్ కమాండర్ బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్‌తో లోయ ప్రాంతం అట్టుడికిపోయింది. అనంతరం పెల్లెట్ గన్నుల విపరీత వాడకంపై విమర్శలు వచ్చాయి. దాంతో పావా తూటాలు, ప్లాస్టిక్ బుల్లెట్ల వాడకంపై కసరత్తు ప్రారంభమైంది. హింసకు పాల్పడే అల్లరి మూకలను అదుపుచేసేందుకు పెల్లెట్ గన్నుల వాడకం తప్పదని అయితే వాటిని అప్పుడప్పుడు మాత్రమే వినియోగిస్తారని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది.


# మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

### జీజీహెచ్‌ల్లో మృతదేహాల తరలింపునకు

# ప్రత్యేక వాహనాలు

### మంత్రి కామినేని శ్రీనివాస్



**రా.వా.ప్రతినిధి-అమరావతి :** ప్రభుత్వసుపత్రుల్లో చెందిన వారిని గౌరవప్రదంగా వారి ఇల్లకు తరలించేందుకు ప్రభుత్వం మహాప్రస్థానం కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు సచివాలయం 4వ బ్లాక్‌లో ఉన్న పబ్లిసిటీ సెల్‌లో ఆయన విలేకరుతో మాట్లాడారు సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు ప్రభుత్వసుపత్రుల్లో చికిత్స పొందుతూ దురదృష్టవశత్తు అనారోగ్యం వల్ల ఎందరో మృత్యువాత పడుతున్నారన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయి తీవ్ర దు:ఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు ఆ మృతదేహాల తరలింపు మరింత భారంగా మారుతోందన్నారు మృతదేహాలను తీసుకువెళ్లడానికి ప్రైవేగు వాహనాల యజమానులు రూ.10 వేల నుంచి దీనవల్ల పేదల పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందన్నారు. ప్రభుత్వసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతియెందిన వారి పార్టీవ శరీరాలను ఎయిర్ కండీషన్ వాహనం ద్వారా సొంతిళ్లకు తరలించాలన్నది మహాప్రస్థానం ఉద్దేశమన్నారు.తొలుత గుంటూరు ఆసుపత్రిలో అయిదు వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వసుపత్రుల్లో50 వాహనాలతో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు నాలుగైదు ఆసుపత్రులకు పెంచుతూ రెండు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆసుపత్రుల్లోను మహాప్రస్థానం వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మృతదేహాలకు సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ పూలదండ వేసి గౌరవంగా మహాప్రస్థానం వాహనం ద్వారా మృతుల బంధువుల ఇళ్లకు తరలిస్తామన్నారు. బతికున్నప్పుడు మనిషికి ఎంతటి గౌరవం ఉంటుందో మరణం తరువాత అదే స్థాయిలో గౌరవమర్యాదలు దక్కాలనేది ప్రభుత్వ అభిమతన్నారు.దీనివల్ల మృతుల బంధువులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు దేశంలోనే మొట్టమొదటిసారిగా మహాప్రస్థానం కార్యక్రమం అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు.

**సీఎం సమక్షంలో రెండు ఎంఓయూలు**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో రెండు కుదుర్చుకున్నట్లు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. టాటా కన్సెల్టెన్సీ సెన్నార్ గ్రూపుతో ఓఎంయూలు కుదుర్చుకున్నామ నెల్లూరు ,కర్నూలతో పాటు విశాఖలోని విమ్స్‌లో క్యాన్సర్ యూనిట్లకు టెక్నాలజీ సహకారమందించడానికి టాటా కన్సెల్టెంట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.గ్రూప్‌తో మెడికల్ డెటా టెక్నాలజీ అందించేందుకు సీఎం చంద్రబాబు సమక్షంలో మరో ఒప్పందం కుదుర్చుకుమన్నారు.




# పేదలతో జరుపుకునే పండుగ రంజాన్

ప్రపంచంలో ప్రతి పండుగ సుహృద్భావాన్ని పెంచేదే.. అయితే రంజాన్ అన్ని పండుగల కంటే భిన్నమైనది. దునియాలో అందరూ సంతోషంగా ఉండాలని పేదసాదలు కూడా ఆనందం పొందాలని మహ్మద్ ప్రవక్త భావించారు. అందుకు తగ్గట్టుగా గౌరవనీయులు, ఉన్నత వర్గాలు పేదలపట్ల కనికరంగా ఉండాలని, జకాత్ (దానధర్మాలు ) చేయాలని నిర్ధేశించారు.

**జకాత్**

రంజాన్ నెలలో స్తోమతకు తగ్గట్లుగా దానధర్మాలు చేయడం ముస్లింలు నియమంగా పాటిస్తారు. సంపాదనాపరులైనవారు, సంపన్నులైనవారు రంజాన్ నెలలో ' జకాత్ ' అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని ' జకాత్' అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి రెండున్నర శాతం 2..5 చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా యిస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి, సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ ' జకాత్పయోగపడుతుంది. జకాత్ మార్చు



**ఫిత్రా**

'జకాత్' తో పాటు ' ఫిత్రా' దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడుపూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంగా దానం చేయాలని ఇస్లాం మతం ఉద్బోధిస్తోంది. దీనినే ' ఫిత్రాదానం' అని పిలుస్తారు. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా .. పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రాదానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. దీనివలన సర్వపాపాలు హరించబడి, పుణ్యం దక్కుతుందనే నమ్మకం ఉంది.

దైవ ప్రవక్త ఫిత్రాదానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం - ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి ' అని మహమ్మద్ అనుచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ తెలిపాడు.

**షబె ఖద్ర్ (ఘనమైన రాత్రి) ఘనతలు**

28.1 షబెఖద్ర్ లేక లైలతుల్ ఖద్ర్

సంవత్సరము మొత్తంలో శుభప్రదమయినది రమజాన్నెల. రమజాన్ నెలలో అత్యంత విలువైనది పుణ్యప్రదమయిన రాత్రి షబె ఖద్ర్. ఆ రాత్రిలో పశ్చాత్తాప భావముతో అల్లాహ్‌ను ఆరాధించిన వ్యక్తి అపరాధములన్నీ క్షమించబడతాయి.

ఎవ్వరైతే (నిష్కల్మషమైన) విశ్వాసముతో పుణ్యఫలాపేక్షతో షబె ఖద్ర్ (ఘనమైన రాత్రి) నందు అల్లాహ్ ఆరాధనలో గడిపాడో అతని వల్ల జరిగిన పాపాలు, జరుగబోయే పాపాలు క్షమించబడతాయి (బుఖారి, అబూదావూద్)పవిత్ర ఖుర్ఆన్ , హదీసుల మూలముగా షబె ఖద్ర్ యొక్క ఘనత స్పష్టమవుచున్నది. ఇది వేయి నెలల కన్నా శ్రేష్ఠమైనది. అనగా వెయ్యి నెలలు ఆరాధించిన కలుగు పుణ్యఫలము కన్నా అత్యధిక పుణ్య ఫలము షబె ఖద్ర్‌లో ఆరాధించుట వలన కలుగును. (బయానుల్ఖుర్ఆన్)

"షబె ఖద్ర్‌లో అల్లాహ్ దూత జిబ్రాఈల్ అలైహిస్సలామ్ అల్లాహ్ దూతల సమూహముతో భూమిపై దిగును. నిల్చొని లేదా కూర్చొని అల్లాహ్ నామస్మరణలో నిమగ్నులైయున్న ప్రతి అల్లాహ్ దాసుని కొరకు కారుణ్యం, మన్నింపుల దువా చేస్తారు. దాసులు దువా చేస్తున్నప్పుడుఆమీన్ పలుకుతారని" మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ నల్లల్లాహు అలైహి వ సల్లమ్ తెలిపారు. (బైహఖీ వ బయానుల్ఖుర్ఆన్)

అల్లాహ్ దూతలు షబె ఖద్ర్ యొక్క రాత్రిలో ప్రతి ముస్లిం ఇంటిలో ప్రవేశించి దువా చేస్తారు. దీంతొ ఆ ఇంటి ముస్లింల సమస్త పాపములు క్షమించబడతాయి. కాని నాలుగు గృహాలలో అల్లాహ్ దూతలు ప్రవేశించరు. అవి : 1. కుక్క ఉన్న ఇల్లు, 2. పంది ఉన్న ఇల్లు. 3. సారాయి లేక త్రాగినవారు ఉన్న ఇల్లు. 4. వ్యభిచారులు ఉన్న ఇల్లు. వీరు కాక మిగిలిన అందరి కొరకు ఉదయము వరకు దువా చేయుదురు. ఉదయమవుతున్నప్పుడు అల్లాహ్ దూతలు జిబ్రాఈల్ అలైహిస్సలామ్‌తో "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అనుచర సమూహము విషయముగా అల్లాహు తఆలా ఏమి నిర్ణయించిరని" ప్రశ్నింతురు. దానికి సమాధానముగా జిబ్రాఈల్ "నలుగురు దురదృష్టవంతులు తప్ప ముస్లిములందరి పాపములు క్షమించబడినవి. ఆనలుగురు ఎవరనగా 1. సారాయి త్రాగువాడు. 2. తల్లిదండ్రులకు అవిధేయుడు. 3. బంధువులతో చెడుగా ప్రవర్తించువాడు. 4. కపటము, ద్వేషము ఉంచువాడు" అని తెలిపారు.

**పండుగ నమాజ్‌లు**

ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజ్‌హా - ఈ రెండు పర్వదినాలలో అల్లాహు తఆలాకు కృతజ్ఞతలు అర్పించుకోవడానికి రెండు రకాతుల నమాజ్ ఆచరించుట పురుషులపై వాజిబ్ (అనివార్యం)గా నిర్ణయించబడింది. ఈ రెండు నమాజ్‌లోఅల అజాన్ గానీ, ఇఖామత్ గానీ ఇవ్వబడవు. ఏ వ్యక్తిపై జుమ్మా నమాజ్ (శుక్రవారపు నమాజ్) వాజిబ్ అవుతుందో, ఆ వ్యక్తిపై ఈద్ నమాజ్ కూడా వాజిబ్ అవుతుంది. ఏ ప్రదేశములో జుమ్మా నమాజ్ ఆచరించుట తగునో, అటువంటి ప్రదేశాలలో ఈద్ నమాజ్ కూడ ఆచరించుటకు తగినదిగా భవించబడుతుంది. ఈ రెండు పండుగల నమాజ్ సమయం సూర్యుడు ఉదయించిన 20 నిమిషాల తరువాత జవాల్ (మిట్టమధ్యాహ్నమున)కు పూర్వము వరకు ఉంటుంది. (దీనియాత్ 1 యం. స. 101)

ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) రోజున ఖర్జూరపు పండు లేదా యేదైనా తీపి పదార్థము తిని నమాజ్‌కు వెళ్ళుట సున్నత్ (ప్రవక్త సాంప్రదాయము). ఆ రోజున నమాజ్ కోసం ఈద్గాహ్ లేక మసీదుకు వెళ్ళునప్పుడు "తక్బీర్" మెల్లగా బిగ్గరగా పలుకుట సాంప్రదాయము.

ఈదుల్ ఫిత్ర్ (రమజాన్) నమాజ్ ఆలస్యంగా చదువుట, ఈదుల్ ఆజ్‌హా (బక్రీదు పండుగ) నమాజ్ త్వరగా చదువుట మస్నూన్ (సాంప్రదాయము), స్థోమతగలవారు ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) రోజున "సదఖాయ్ ఫిత్ర్" (ఫిత్రా దానం) చేయుట, ఈద్ (పండుగ) నమాజ్ చదివే ప్రదేశాలలో ఈద్ నమాజ్‌కు పూర్వము గానీ తరువాత గానీ వేరే నమాజ్‌లు ఆచరించుట మక్రూ (అప్రీతికరము) ఈద్ (పండుగ) నమాజ్ తరువాత ఇంటికి వచ్చి నమాజ్ ఆచరించిన మక్రూ కాదు. కానీ ఈద్ (పండుగ) నమాజ్‌కు పూర్వం ఇంటిలో నమాజ్ ఆచరించుట కూడా మక్రూ అగును. స్త్రీలు, మరియు ఏదైనా కారణాల వల్ల ఈద్ నమాజ్ ఆచరించనివారు కూడా ఈద్ (పండుగ) నమాజ్‌కు పూర్వం ఏవైనా నఫిల్ నమాజ్‌లు ఆచరించుట కూడా మక్రూ అవుతుంది.

**ఈద్ ముబారక్**

నెల పొడుపుతో రంజాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని రంజాన్ పండుగగా నిర్ణయిస్తారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో ఈద్గాలో బారులుతీరి పండుగ నమాజు చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరమవుతుంది. ధనిక, బీద తారతమ్యం లేక, సహృదయాలతో ప్రేమానురాగాలతో ఆలింగనం చేసుకుంటారు. ద్వేషాలన్నీ సమసి ప్రేమపూరిత భావం ఇనుమడిస్తుంది. ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ తినిపించుకొని ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగించి చిరుజీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చే రంజాన్ మాసం చైతన్యాన్ని కలిగించి ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది. ఈ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకుంటారు. ప్రతె ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజును ఊరిబయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్‌గాహ్ లలో చేస్తారు. అనంతరం ఒకరికొకరు ' ఈద్‌ముబారక్ ' ( శుభాకాంక్షలు) తెలుపుకుంటారు. ఈ నమజ్ కోసము వెల్లదనికి ఒక దారి వదలి మరొక దారిలో రావలెను.

అల్లాహ్ ఆరాధన, ధానధర్మాలు, విధేయత మొదలయిన పుష్పాలు వికసిస్తూ ఉంటాయి.% మన సృష్టికర్త మన పట్ల సంతుష్టి చెందాలి. ఆ విధంగా కృషి చేసే సద్బుద్ధిని అల్లాహ్ మనకు ప్రసాదించుగాక! ఆమీన్!

**అందరికీ రంజాన్ శుభాకాంక్షలు...**

**-పఠాన్‌ఖాన్**

## నేను ముస్లిం అయితే ఏమిటి? నువ్వు హిందువైతే ఏమిటి?

నీ గుడిముందు బిచ్చగాళ్ళు హిందువులే అయినా నువ్వు
గుండెలకు హత్తుక్కోవు
మసీదు ముందు పకీర్లు, ముస్లింలే అయిన నేను
హత్తుకోను
నువ్వు ఎన్ని వ్రతాలు చేసుకున్నా
నేను ఎన్ని రోజాలు పాటించినా
నువ్వు టాక్స్ ఎగ్గోట్టేందుకు ఏ సెక్షన్లు ఎతుక్కుంటావో
నేను అవే సెక్షన్లు ఫాలోఅవుతాను.
...............................
నీ మంత్రాలు సంస్కృతమైన,
నా సూరాలు అరబ్బి అయినా
మన పిల్లల్ని ఇంగ్లీషు మీడియం మానిపించే ధైర్యం
నీకు లేదు...నాకూ లేదు...
నీ పండుగలకు ఏ వెజ్ వంటలు చేసుకోవాలన్నా
నా పండులకు ఏ నాన్‌వేజ్ వంటలు
వండుకోవాలనుకున్నా
కిరణా కొట్టులో ధరల పట్టికలు ఇద్దరినీ
భయపెడుతూనే ఉంటాయి
నువ్వు కళ్ళ మధ్య ఎంత పెద్ద బొట్టు పెట్టుకున్నా
నువ్వు కళ్ళలో ఏ సూర్మా పూసుకున్నా కానీ
ఎవరి కళ్ళు ఏ కల్తీని గుర్తుపట్టలేక
జిందగీలు మోసపోతూనే ఉంటాయి...
.......................
నువ్వు నదుల్లో పుణ్యస్నానము ఆచరించాలన్నా
నేను నదుల ఒడ్డున ఏ మసీదులో వజూ చేసుకోవాలన్నా
కలుషితమై, ఎండిపోతున్న ఈ బురద నీళ్ళే మనకు
దిక్కవుతుంటాయ్
నువ్వు ఏ పానకం చేసుకోవాలన్నా,
నేను ఏ పాయసం చేసుకోవాలన్నా,
ఇద్దరివి నీళ్ల క్యాను కొనుక్కునే బతుకులై
నిరిక్షిస్తూంటాయి.
నువ్వు వాస్తు చూసి ఇల్లు కట్టుకున్నా ,
నేను వాస్తులేక ఇల్లుకట్టుకున్నా
మన ఇంటిముంగిట డ్రైనేజీలు మన
సహనాన్ని పరీక్షిస్తూనే ఉంటాయి.
పవిత్ర దేశమని నువ్వు ఏదో అనుకోవడం
సారే జహాసే అచ్ఛా
అని నేను పాడుకోవడమే కాని,
స్వేచ్ఛగా ఊపిరి తీసుకోలేక
పొల్యూషన్‌కు ఇద్దరం ముక్కులు మూసుకోని
తిరుగుతూనే ఉంటాం.
.................................
మనం చెమల చుక్కలు చిందించనిదే
మనకెవ్వడూ బువ్వ పెట్టడు...
నీ సంప్రదాయంలో పిల్ల పెళ్లి చెసినా,
మంచోడు దొరుకుతాడో లేదో అనే ఇద్దరం
భయపడుతూ వెతుకుతుంటాం.
మన ఇద్దరికి తెలుసు వర్షాకాలం వస్తుందంటే
కాగితం పడువల ఆనందం పోయి
మన అపార్టుమెంట్లు
ఎప్పుడు మునుగుతాయో ఫితర్
నీకు ఉంది నాకు ఉంది
మనిద్దరికి తెలుసు
నా గజల్ ఖవ్వాలి లాగే
నీ తియ్యని ఆలాపన ఏదో ప్రమాదంలో ఉంది
మనమిద్దరి గొంతుల్ని ఏదో రాజకీయం కబ్జా
చేసేస్తుంది.
.................................
మనిద్దరికి తెలుసు
నేను ముస్లిం అయితే ఏమిటి?
నువ్వు హిందువు అయితే ఏమిటి?
మే ఇద్దరం ఒప్పుకునే నిజం మాత్రం ఒకటుంది.

**నువ్వు అమెరికా వెళ్లినా**
**నేను అరబ్‌కు వెళ్లినా**
**మనమంతా భారతీయులం**
**హిందూ ముస్లిం భాయి.. భాయిలం...**

...............................

# సమస్యలు పరిష్కరించని సదస్సు లెందుకు?

- డిప్యూటీ కలెక్టర్‌పై రాయపూడి రైతుల మండిపాటు
- భూసేకరణ సదస్సు బహిష్కరణ

**రా.వా. ప్రతినిధి ,తుళ్లూరు:** సమస్యలు పరిష్కరించలేనపుడు ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులు ఎందుకని డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవిని రాయపూడి రైతులు నిలదీశారు. ఎవరైతే తమ సమస్యలు పరిష్కరిస్తారో వారే తమ వద్దకు రావాలని ఆమెకు తేల్చిచెప్పారు. అలాగే భూసేకరణ కింద తమభూములు తీసుకునే ముందు.. ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన వారి సమస్యలు పరిష్కరించాలని రైతులు హితవు పలికారు. తుళ్లూరు మండలం రాయపూడిలోని సీఆర్‌డీఏ యూనిట్ కార్యాలయంలో బుధవారం భూ సేకరణ సదస్సు నిర్వహించారు. గ్రామంలో ఇప్పటివరకూ దాదాపు ఏడు సార్లు ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులు నిర్వహించినా ఫలితం లేకపోయింది. సదస్సు నిర్వహించిన ప్రతిసారీ రైతులు, గ్రామస్తులు తమ అభిప్రాయాలను కక్షిదారులకు తెలియజేస్తున్నా, అధికారులు మాత్రం వారి ప్రశ్నలకు



సమాధానలివ్వకుండా దాటవేస్తున్నారు. ముందు భూములిస్తే.... ఆ తర్వాత మీ సమస్యలు పరిష్కరిస్తామంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన సదస్సులోనూ రైతులు పలు సమస్యలను అధికారం దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవి స్పందిస్తూ... రైతుల లేవనెత్తిన ప్రశ్నలు, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని జవాబిచ్చారు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరిచలేనప్పుడు ఈ సదస్సులెందుకు? అసలు మీరెందుకు వచ్చారంటూ నిలదీశారు. తమ సమస్యలను పరిష్కరించే వాళ్లే తమ వద్దకు రావాలని స్పష్టం చేశారు. అనంతరం మూకుమ్మడిగా సదస్సును బహిష్కరించారు.

# తమ వేలితో కంటినే పొడిపించే ప్రయత్నం

## రాష్ట్రపతిగా కోవింద్ ఎంపిక





రాజకీయాలు ఊసరవెల్లులను దాటి మేకతోలు కప్పుకున్న పులిలా తయారైయ్యాయి. ఈ విషయంలో కాంగ్రెస్ కంటే మూడాకులు ఎక్కువే చదివింది బీజేపీ.. ఆనాడు గుజరాత్‌లో మారణహోమం జరిపించి ఆ తీవ్రగాయాలకు మందు రాసినట్లుగా ఏపీజే అబ్దుల్ కలాంకు రాష్ట్రపతి పదవి కట్టబెట్టింది. గుజరాత్,ఉత్తరప్రదేశ్ రాజస్తాన్‌ల్లో అనేకచోట్ల హిందూత్వ వాదులు పైశాచిక దాడి జరిపినా, ఏనాడు దాడులపై నోరెత్తని ఆర్ఎస్ఎస్ సభ్యుడు, దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌ను ఎంపిక చేసింది. విభజనవాదాన్ని, మతతత్వాన్ని ఆయుధంగా చేసుకొని బీజేపీ తన విశృంఖలత్వాన్ని ప్రదర్శిస్తోంది. దానికి నిదర్శనమే రామ్‌నాథ్ కోవింద్ ఎంపిక. నిజానికి ఈ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రస్తుతం కావాల్సింది ఆయా కులాలు మతాలకు సంబంధించిన నాయకులు,రాష్ట్ర పతులూ కాదు, రాజ్యాంగాన్ని పరిరక్షించే లౌకికవాదులు కావాలి. ఇప్పటికే దేశం హిందువులు - హిందూయేతరులు, ఆధిపత్యకులాలు-దళితులుగా వేర్పటుకు గురైంది. ఈ క్రమంలో సగటు భారతీయుడు భద్రతను మాత్రమే కోరుకుంటున్నారన్నది జగమెరిగిన సత్యం.

ప్రధానిమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగా 2002 ఫిబ్రవరి నుంచి మార్చి వరకు నెలరోజులపాటు రాష్ట్రం అంతటా హిందూత్వవాదులు బరితెగించి మారణకాండకు పాల్పడ్డారు. దానిలో ఒక వర్గానికి చెందిన 2000 మంది మృతి చెందగా, 223 మంది ఆచూకీ లభించలేదు. ఈ దారుణ కాండకు ప్రపంచం నివ్వెరపోయింది. అంతేకాదు.. అమెరికా మోడీ వీసాను రద్దుచేసింది. ఈ నేపథ్యంలో అదే ఏడాది జూలై 25న అప్పటికే 40 ఏళ్ల కృషితో రక్షణ రంగంలో భారత్‌ను పటిష్టంగా రూపొందించిన పద్మవిభూషణ్, భారత్‌రత్న అయిన ఏపీజే అబ్దుల్‌కలాంను ఆనాటి ఎన్‌డీఏ వాజ్‌పేయి ప్రభుత్వం రాష్ట్రపతిగా నియమించి జబ్బలు చరుచుకుంది. నిజానికి ఆయనలో రాష్ట్రపతికి కావాల్సిన అన్ని అర్హతలూ ఉన్నప్పటికీ గుజరాత్ మారణకాండ జరిగి ఉండకపోయినట్లయితే ఆయన ఒక శాస్త్రవేత్తగానే మిగిలిపోయేవారు. కలాం తన జీవితమంతా విద్యార్థులను, యువతరాన్ని భారత్‌ను ముందుకు నడిపించడానికి అహరహం కృషిచేశారు కాని, ఏనాడు ఆయన ముస్లింల కోసం గొంతుసవరించని విషయం భారత దేశ ప్రజలందరకూ తెలుసు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఎంపిక చేసిన రామ్‌నాథ్ ఆయనకు ఏ మాత్రం సరిసమానుడు కాదుకాని దళితుల పట్ల ప్రేమ ఉన్నవాడు మాత్రం కాదు. ఆయన జీవిత క్రమం పరిశీలిస్తే వ్యక్తిగతంగా లాభం పొందటానికి, ఉన్నత పదవులు అధిరోహించడానికే ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చినటు స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్‌నారాయణ్‌ను మొదటి దళిత రాష్ట్రపతిగా నియమించింది. రాజనీతిజ్ఞుడు, లౌకికవాది కేఆర్ నారాయణన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసినప్పుడు బీజేపీ మాత్రం ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘం మాజీ ప్రధానాధికారి టీఎన్ శేషన్‌ను బరిలోకి దింపింది. కేరళలోని దళిత కుటుంబానికి చెందిన ఆయన పేదరికాన్ని, ప్రజల అవమానాల్ని అధిగమించి 1943లో ఆంగ్లసాహిత్యంలో మాస్టర్ డిగ్రీ టాపర్‌గా నిలిచారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో స్కాలర్‌షిప్ అందేవరకు న్యూఢిల్లీలో జర్నలిజం చేశారు. 1948లో ఆయన తిరిగి భారతదేశానికి వచ్చిన తర్వాత విదేశీ వ్యవహారాల దౌత్యాధికారిగా బాధ్యతలు చేపట్టి, థాయ్‌లాండ్,చైనా, అమెరికా దేశాలకు రాయబారిగా పనిచేశారు. ఆయన హయాంలోనే భారత్ - చైనాలకు మధ్య ఆర్థిక, వ్యాపార సంబంధాలు ఏర్పడ్డాయి. 1984లో ఆయన కాంగ్రెస్‌లో చేరి 64 ఏళ్ల వయస్సులో లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆపై మూడుసార్లు ఎన్నికైన ఆయన రాజీవ్‌గాంధీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. విదేశీవ్యవహారాల ఉన్నతాధికారిగా, జేఎన్‌యూ వైస్‌ఛాన్సలర్‌గా ఆయన సేవలు నిరుపమానమైనవి. 1992లో ఆయన ఉపరాష్ట్రపతిగా, 1997లో రాష్ట్రపతిగా ఎన్నికవడానకి కాంగ్రెస్, వామపక్షాలు ఆయనకు మద్దతునిచ్చాయి. నారాయణ్ రబ్బరు స్టాంపుగా కాకుండా అనేక కీలక సమయాల్లో రాజ్యాంగాన్ని అమలు పరచిన రాష్ట్రపతిగా ఆయనకు పేరుంది.

కోవింద్ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో రెండుసార్లు ఓడిపోయారు. 1994,2000 సంవత్సరాల్లో బీజేపీ ఆయనను వెన్నంటి నడిపించింది. యూపీఎస్సీలో కోరుకున్న ఉద్యోగం రాకపోవడంతో ఆయన న్యాయవాద వృత్తిని ఎంచుకున్నారు. 1980 నుంచి '93 వరకు సుప్రీంకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరించారు. ఉత్తరప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక ఆదేశాల రద్దుకు చట్టసవరణలు జరిగేలా ఆయన లాబీయింగ్ చేశారు. రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికైన ఆయనకు ఎన్‌డీఏ ప్రభుత్వం బీహార్ గవర్నర్‌గా ఎంపిక చేసింది. బీజేపీ ప్రభుత్వం ఆయన్ను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన ఆపదవికి రాజీనామా సమర్పించారు. దీన్ని బట్టి చూస్తే మొదటి దళిత రాష్ట్రపతి నారాయణ్‌తో కోవింద్ ఏమాత్రం సాటిరారు. ప్రస్తుతం కాషాయ అజెండాను అమలు జరపడానికి తమకు అత్యంత నమ్మకంగా ఉన్న వ్యక్తిని రాష్ట్రపతిగా చేయాలనుకుంటోంది.

నిజానికి రాష్ట్రపతి పదవిని రామ్‌మనోహర్ జోషి లేదా లాల్‌కృష్ణ అద్వానీకి కట్టబెట్టి ప్రధాని మోడీ గురుదక్షిణ చెల్లించుకుంటారని అందరూ భావించారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో ప్రతిరోజూ సాయంత్రం రామ్‌మనోహర్ జోషి రాజకీయాలు మాట్లాడుతుంటే మోడీ వింటుండేవారు. అద్వానీ 92లో రథయాత్ర జరిపినప్పుడు ఆయన వెన్నంటి సేవలు చేసిన మోడీ ఆపై బాబ్రీ విధ్వంసంకేసులో ఆయన పాత్రపై కోర్టు పునర్విచారణకు రావడం ద్వారా రాష్ట్రపతి రేసులో ఆయన ఉండరన్న సమాచారాన్ని అందరికీ పంపినట్లయింది. 82లో కేవలం రెండు సీట్లకు పరిమితమైన బీజేపీ తర్వాత 85 సీట్లకు పెరిగడానికి కారణం అద్వానీ రథయాత్రే.. అప్పట్లో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే బీజేపీ 58 సీట్లు గెలుచుకుంది. రథయాత్ర చేపట్టినందుకు లౌకికవాదే ప్రధానికావాలని అప్పట్లో వాజ్‌పేయిని ఎంపికచేయడంతో అద్వానీ ఆయన తర్వాత నిలబడిపోవాల్సి వచ్చింది. గుజరాత్‌లో దారుణ మారణకాండ జరిగినప్పుడు పార్టీ అంతా మోడీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని అందరూ కోరుకున్నప్పుడు ఆయనకు మద్దతుగా నిలిచి ఆయన పదవిని కాపాడింది అద్వానీనే.. అలాంటిది మోడీ ఇప్పుడు అద్వానీని పక్కన పెట్టేశారు. 83 ఏళ్ల అద్వానీ ప్రస్తుతం ఈ పరిణామాల్ని అత్యంత సహనంతో భరించడం తప్ప చేసేది ఏమీలేదు..

-బోస్

# ఐక్యతే ధ్యేయంగా విపక్షాలు

## రాష్ట్రపతిఅభ్యర్థిగా మీరా ఎంపికతో బీజేపీకి భవిష్యత్తుపై కలవరం



**న్యూఢిల్లీ** :మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్‌ను ప్రతిపక్షాలు తమ ఉమ్మడి రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీకి దింపి అధికార పక్షానికి చెక్ చెప్పాయి. ఎత్తులకు పై యెత్తులు వేయడంలో తామేమీ తీసిపోమని ప్రతిపక్షాలు ఒకతాటి మీదకు వచ్చి స్పష్టం చేశారు. బీహార్‌కు చెందిన మీరా వృతిరీత్యా న్యాయ వాది. ఆమె దౌత్యవేత్తగా కూడా పని చేశారు.

'రాష్ట్రపతి పదవికి మీరాకుమార్ కన్నా మెరుగైన అభ్యర్థి ఎవరూ ఉండకపోవచ్చు' అని సమావేశం అనంతరం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు గులామ్ నబీ ఆజాద్ అన్నారు. ఎన్‌డీఏ అభ్యర్థిగా రామ్‌నాథ్ కోవింద్‌కు ఆమె ధీటైన అభ్యర్థి. ఫలితం ముందే తెలసిందే అయినా ప్రతిపక్షాల కోణంలో ఇది కేవలం రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించినదే కాకుండా పెద్దసంఖ్యలో ఏకం కావడం ప్రధానలక్ష్యంగా భావించాల్సి ఉంటుంది. ఇది మరింత బలోపేతమై 2019 సార్వత్రిక ఎన్నికల సమయానికి మహాకూటమిగా ఏర్పాడి బీజేపీని ఉమ్మడి ప్రత్యర్థిగా ఎదుర్కోవడానికి నాందిగా భావించవచ్చు. తాము దళిత అభ్యర్థిని నిలబెట్టామని ప్రచారం చేసుకుంటా ప్రతిపక్షాలను దళిత వ్యతిరేకులుగా చిత్రీకరిం చాలనుకున్న బీజేపీ కుతంత్రాన్ని దళిత వర్సెస్ దళితగా మార్చి ప్రతి పక్షాలు తిప్పికొట్టాయి. కోవింద్‌ను అభ్యర్థిగా ప్రకటించినప్పుడు దళిత మహిళను ప్రకటిస్తే బాగుండేదన్న బీఎస్‌పీ అధినేత్రి మాయావతి మాయావతి వ్యాఖ్యకు అనుకూలంగా దళిత మహిళను నిలబెడుతున్నామని విపక్షాలు నచ్చజెప్పవచ్చునన్న అలోచన కూడా ఈ నిర్ణయం వెనుక ఉన్నదని భావించవచ్చు.

మీరాకుమార్‌ను 'బీహార్ కీ బేటీ' అని చెప్పడం ద్వారా బీహార్‌ముఖ్యమంత్రిని తమ దారికి తెచ్చుకునే ప్రయత్నం కూడా ఇందులో ఉంది. ఇదే పాయింట్‌తో నితీష్‌కుమార్‌ను దారిలోకి తెచ్చుకో వాలనే ప్రయత్నం కూడా ఉంది. మీరాకుమార్ అనేకసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. అయితే కోవింద్ రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారేగానీ ఎక్కుడా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయలేదు. అంతేగాక ఆమె పరిపాలనాదక్షురాలిగా కూడా పేరుపొందారు. అనేక దేశాల్లో దౌత్యవేత్తగా ఆమె పనిచేశారు. కేంద్ర మంత్రిగా లోక్‌సభ స్పీకర్‌గా కూడా ఉన్నారు. రాజకీయంగా ఇన్ని పదవులు కోవింద్ నిర్వహించలేదు రెండుసార్లు మాత్రం రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు ఐక్యరాజ్య సమితిలో మనదేశం తరపున ప్రతినిధిగా పాల్గొన్నారు. మీరాకుమార్‌ను రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా అంగీకరించడంలో ప్రతిపక్షాలు ఎంతో ముందుచూపుతో వ్యవహరించాయి. దాదాపు పదికిపైగా విపక్షాల్ని ఒక తాటిపైకి తేవడంలో కృతకృత్యమయ్యాయి.

రాజకీయాల్లో ఆగర్భ శత్రువులగా వ్యవహరించే వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్ బీఎస్‌పీలను ఒకచోటుకి చేర్చడంలో విజయం సాధించాయి.ఇదే సంఘీభావంతో ప్రజల్లోకి వచ్చే ఎన్నికల నాటికి వారి విశ్వసం పొందగలమన్న నమ్మకం విపక్షాల్లో ప్రస్తుతం నెలకొనివున్నది. ఎట్టి పరిస్థితుల్లోను ఎన్‌డీఏ అభ్యర్థికి కాంగ్రెస్ వామపక్షాలు టీఎంసీ మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదు అలాగే దళిత మహిళను నిలబెట్టాలని డిమాండుచేస్తున్న మాయావతికి కూడా ఆకట్టుకునేలా విపక్షాలు మీరకుమార్‌ను ఎంపికచేశాయి.





రంజాన్ శుభాకాంక్షలతో...











Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18